Sweken
WE ARE HIRING !!
POWER BI SPECIALIST
DATA ANALYST
INTERESTED CANDIDATES PLEASE SEND YOUR RESUME TO MAIL: careers@sweken.com PH: 9100986585

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 146 విశాఖపట్నం, 20 మార్చి 2025 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

విలేఖరులు కావలెను
విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం, పాలకొండ పట్టణాలకు విలేఖరులు కావలెను.
మేనేజర్
విశాఖ సమాచారమ్
సెల్: 7013765256, 9959867303

ఐపీఎల్ ప్రారంభ వేడుకకు బాలీవుడ్ స్టార్లు

విశాఖలోనూ రెండు మ్యాచ్‌లు

కోల్‌కతా: కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఈ నెల 22న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 సీజన్ ప్రారంభోత్సవం జరగనుంది. ఈ ఈవెంట్‌లో బాలీవుడ్ తారలు మెరవనున్నట్లు సమాచారం. బాలీవుడ్ నుంచి షారుఖ్ ఖాన్, సల్మాన్, విక్కీ కౌశల్, సంజయ్ దత్ వచ్చే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అరిజిత్ సింగ్, శ్రేయా ఘోషల్ సంగీత ప్రదర్శనలు ఇవ్వనున్నారు. శ్రద్ధా కపూర్, వరుణ్ ...(మిగతా 2లో)

సేఫ్‌గా దివి నుంచి భువికి..

- సునీతా విలియమ్స్‌తో పాటు తిరిగొచ్చిన విల్మోర్, మరో ఇద్దరు వ్యోమగాములు
- ఫ్లోరిడా తీరంలో సాఫీగా దిగిన క్రూ డ్రాగన్

కేప్ కెనావెరాల్: మహా ఉత్కంఠకు తెరపడిరది. సుదీర్ఘ నిరీక్షణ ఫలించింది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో 9 నెలలుగా చిక్కుకుపోయిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ ప్రపంచమంతా ఉపిరి బిగబట్టి చూస్తున్నవేళ.. భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 3:27 గంటలకు అమెరికాలోని ఫ్లోరిడా తీరంలో సాగర జలాల్లో దిగారు. స్పేస్‌ఎక్స్‌కు చెందిన క్రూ డ్రాగన్ 'ఫ్రీడమ్' వారిని సురక్షితంగా పుడమికి తీసుకొచ్చింది. సునీత, విల్మోర్‌లతోపాటు నాసాకు చెందిన కమాండర్ నిక్ హేగ్, రష్యా వ్యోమగామి అలెగ్జాండర్ గోర్బునోవ్ కూడా ఐఎస్ఎస్ నుంచి ఇదే వ్యోమనౌకలో పుడమికి చేరుకున్నారు. అంతకుముందు- ఐఎస్ఎస్ నుంచి భూమికి వీరి ప్రయాణం సాఫీగా సాగింది. కేవలం 8 రోజుల యాత్ర కోసం గత ఏడాది జూన్ 5న ఐఎస్ఎస్‌కు వెళ్లిన సునీత, విల్మోర్.. చివరకు ఏకంగా 286 రోజులు అక్కడే గడపాల్సి వచ్చిన సంగతి గమనార్హం.

సహచరులకు వీడ్కోలు పలికి..

పుడమికి తిరిగి బయలుదేరే ముందు ఐఎస్ఎస్‌లోని వ్యోమగాములకు సునీత, విల్మోర్, నిక్ హేగ్, గోర్బునోవ్ వీడ్కోలు పలికారు. అంతా కలిసి ఫొటోలు తీసుకుంటూ సందడి చేశారు. అనంతరం సునీత బృందం తమ వస్తువులను ప్యాక్ చేసుకుని.. అంతరిక్ష కేంద్రానికి అనుసంధానమై ఉన్న క్రూ డ్రాగన్ వ్యోమనౌకలో కూర్చున్నారు. భారత కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 8.15 గంటలకు... (మిగతా 2లో)

బిల్ గేట్స్‌తో అద్భుత సమావేశం

- కీలక అంశాలపై చర్చలు
- సీఎం చంద్రబాబు వెల్లడి

దిల్లీ: మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. దిల్లీలో బుధవారం సుమారు 40 నిమిషాల పాటు వీరిద్దరు సమావేశం అయ్యారు. భేటీ అనంతరం బిల్‌గేట్స్‌తో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను సీఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా వెల్లడిరచారు. 'బిల్ గేట్స్‌తో అద్భుతమైన సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో గేట్స్ ఫౌండేషన్ సహకారంపై కీలక చర్చలు జరిపాం. ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పన వంటి కీలక రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రిడిక్టివ్ అనలిటిక్స్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాల వినియోగంపై చర్చించాం. స్వర్ణ ఆంధ్రప్రదేశ్-2047 దార్శనికతను సాకారం చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది. గేట్స్ ఫౌండేషన్‌తో ఈ భాగస్వామ్యం మన ప్రజలను శక్తిమంతం చేయడంతో పాటు ఈ లక్ష్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుందని నేను విశ్వసిస్తున్నాను' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పురోగతికి బిల్ గేట్స్ తన సమయం, మద్దతు ఇచ్చినందుకు చంద్రబాబు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వంతో గేట్స్ ఫౌండేషన్ సహకారం పై కీలకంగా చర్చించామని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పన వంటి కీలక రంగాలపై చర్చ మిగతా 2లో

వైసీపీ హయాంలో అడ్డగోలుగా టీచర్ల బదిలీలు

-మంత్రి లోకేశ్

అమరావతి, (విశాఖ సమాచారమ్): ఉపాధ్యాయ బదిలీల క్రమబద్ధీకరణ బిల్లుకు ఏపీ శాసనమండలి ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో ఉపాధ్యాయ బదిలీలకు చట్టం తీసుకురావడం ఒక చరిత్ర అని విద్యా శాఖ మంత్రి లోకేశ్ అన్నారు. బిల్లుపై చర్చ సందర్భంగా మండలిలో లోకేశ్ మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వ హయాంలో అడ్డగోలుగా ఉపాధ్యాయ బదిలీలు జరిగాయని ఆరోపించారు. అందరితో చర్చించిన తర్వాతే బదిలీలకు యాక్ట్ తీసుకొచ్చామని చెప్పారు. పారదర్శకంగా ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా ఉంటుందని, ఈ బిల్లు ద్వారా కూటమి ప్రభుత్వం చరిత్ర సృష్టించబోతోందన్నారు. ఉపాధ్యాయుల బదిలీల విషయంలో సీఎం చంద్రబాబు ...(మిగతా 2లో)

రూ.3,04,965 కోట్లతో తెలంగాణ బడ్జెట్

రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు
మూలధన వ్యయం రూ.36,504 కోట్లు
ఆరు గ్యారంటీలకు రూ.58.084 కోట్లు
ఎస్సీ సంక్షేమానికి రూ.40.232 కోట్లు

హైదరాబాద్, (విశాఖ సమాచారమ్): శాసనసభలో తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌ను డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. 2025-26 ఏడాదికి రూ.3,04,965 కోట్లతో బడ్జెట్‌ను సభకు సమర్పిస్తున్నట్లు చెప్పారు. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు, మూలధన వ్యయం రూ.36,504 కోట్లుగా పేర్కొన్నారు. "తెలంగాణ ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం కట్టబెట్టారు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ పాలన సాగిస్తున్నాం. గత ప్రభుత్వ పాలనలో ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం. తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్నాం. కొందరు దుష్ప్రచారమే పనిగా పెట్టుకున్నారు. ప్రభుత్వ ప్రతి చర్యనూ నిందిస్తూ ఆరోపణలు చేస్తున్నారు. ...(మిగతా 2లో)

వైసీపీకి మరో షాక్!

- ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా

గుంటూరు, (విశాఖ సమాచారమ్): వైసీపీ కిమరో షాక్ తగిలింది. ఆ పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి మర్రి రాజశేఖర్ రాజీనామా చేశారు. బుధవారం శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేనురాజును కలిసి తన రాజీనామా పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్సీగా మర్రి రాజశేఖర్ పదవీకాలం 2029 వరకూ ఉంది. త్వరలో ఆయన డిప్రిపిలో చేరనున్నట్లు సమాచారం. ఇప్పటికే నలుగురు ఎమ్మెల్సీలు వైసీపీని వీడారు. వారిలో జయమంగళ వెంకట రమణ, పోతుల సునీత, బల్లి కల్యాణ చక్రవర్తి, కుర్రి పద్మశ్రీ ఉన్నారు. చిలకలూరిపేట వైసీపీ ఇన్‌ఛార్జ్‌గా మాజీ మంత్రి విడదల రజనీని నియమించడంతో మర్రి - మిగతా 2లో..

పారిశ్రామిక ప్రగతికి ముందడుగు

- విశాఖ-చెన్నై కారిడార్‌కు రూ.837 కోట్లు
- అనకాపల్లి జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి వేగవంతం

విస్తరించనున్న అనకాపల్లి - అచ్యుతాపురం రోడ్డు

అచ్యుతాపురం, (విశాఖసమాచారమ్): పారిశ్రామిక ప్రగతిని పట్టాలెక్కించడానికి రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులేస్తోంది. తీర ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు మార్గం సుగమం చేస్తూ ముందడుగు వేసింది. విశాఖ-చెన్నై కారిడార్‌లో పట్టాలెక్కించడానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించిన విషయం తెలిసిందే. విశాఖ-చెన్నై కారిడార్‌ను కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌ను సాకారం చేయడానికి కేంద్రం నుంచి నిధులు తీసుకురావడంతో పాటు ఆసియా అభివృద్ధి బ్యాంకు నుంచి రుణం తీసుకుంటోంది. దీనికి అవసరమైన వాటా నిధులు రూ. 837.71 కోట్లను ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం కేటాయించింది. అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల మీదుగా ఎక్స్‌ప్రెస్ వేతో పాటు పరిశ్రమలకు భూములను గుర్తించారు. మౌలిక వసతుల కల్పనతో పాటు తీరప్రాంతాన్ని ఆనుకొని వందలాది పరిశ్రమలు, విశాలమైన రోడ్ల దీని ద్వారా నిర్మించనున్నారు. ఫార్మా, నాన్ మెటాలిక్ మినరల్స్, రసాయన, పెట్రో కెమికల్స్, ఆహార ఉత్పత్తులకు సంబంధించిన పరిశ్రమలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయనున్నారు. దీని వల్ల తీరప్రాంతం అభివృద్ధి చెందడంతోపాటు తీరాన్ని ఆనుకొని జీవించే మత్స్యకార యువతకు భారీగా పరిశ్రమల్లో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

హైదరాబాద్ నుంచి అనుసంధానం ..

పారిశ్రామికీకరణకు విశాలమైన రోడ్లు, నీరు, విద్యుత్తు ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకుంటోంది. విశాఖ-కాకినాడ పరిధిలో 419 కిలోమీటర్ల మేర - మిగతా 2లో..

అమెరికా శాస్త్రవేత్తల గొంతుపై తొలగింపు కత్తి

వాషింగ్టన్ : పర్యావరణ పరిరక్షణ సంస్థకు నిధుల కోతల్లో భాగంగా వందల మంది శాస్త్రవేత్తలు, పరిశోధకు లను తొలగించే యోచనలో ట్రంప్ ప్రభుత్వం ఉన్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే వేలమంది ఫెడరల్, యూఎస్ ఎయిడ్ ఉద్యోగులపై వేటు వేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ తొలగింపు ఎఫెక్ట్ అక్కడి శాస్త్రవేత్తలు, పరిశోధకులపై పడింది. పర్యావరణ పరిరక్షణ సంస్థకు నిధుల కోతల్లో భాగంగా వందల మంది శాస్త్రవేత్తలు, పరిశోధకులను తొలగించే యోచనలో ట్రంప్ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. మిగిలినవారిని ఇతర ఏజెన్సీలకు తరలించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. కాలుష్యం, నీటి నుద్ధి, వాతావరణ మార్పులు తదితర పర్యావరణ అంశాల్లో 1500 మంది శాస్త్రవేత్తలు కీలకంగా వ్యవహరిస్తున్నారు. వారిని విధుల నుంచి తొలగిస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటామని డెమొక్రటిక్ చట్టసభ్యులు ఆందోళన వ్యక్తంచేశారు. ఫెడరల్ వ్యవస్థలో క్రామిక శక్తిని తగ్గించడం ద్వారా ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఫిప్రవరిలో ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ సంస్థను పర్యవేక్షించడానికి ఎంపిక చేసిన 17,000 మంది ...(మిగతా 2లో)

పారిశ్రామిక ప్రగతికి ముందడుగు

(మొదటి పేజీ తరువాయి)

రోడ్లను వేయడానికి ప్రణాళిక సిద్ధం చేశారు. దీనివల్ల విశాఖ-కాకినాడకు మధ్య ప్రయాణ సమయం 3 గంటల మేర తగ్గిపోనుంది. గతంలోనే తెడేపా పాలనలో ఈ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూమిని గుర్తించినా జగన్ సర్కార్ దీనిని పూర్తిగా పక్కనపెట్టింది. ఈ రోడ్డును 16వ నంబర్ జాతీయ రహదారితో అనుసంధానం చేయనున్నారు. పరిశ్రమలకు వేదికగా నిలిచిన అచ్యుతాపురం మరింత అభివృద్ధి చెందనుంది. రోడ్డు విస్తరణ, పోర్టుల అనుసంధానం, తీరప్రాంతంలో భారీగా నిర్మించే పరిశ్రమల కారణంగా యువతకు ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. పరవాడ కేంద్రంగా ఏర్పాటు చేసిన ఫార్మాసిటీ, అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల పరిధిలో ప్రత్యేక ఆర్థిక మండలి, నాన్ సెజ్, నక్కపల్లి సెజ్, బల్క్ డ్రగ్‌తో అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

అమెరికా శాస్త్రవేత్తల గొంతు పై తొలగింపు కత్తి

(మొదటి పేజీ తరువాయి)

సిబ్బందిలో దాదాపు 65 శాతం మందిని తగ్గించాలని యోచిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంపై ఆపీస్ ప్రతినిధి మెరీ వాసెలెయా మాట్లాడుతూ.. ఏజెన్సీ సంస్థగాత మెరుగుదలను తదుపరి దశలోకి తీసుకువెళ్లేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలందరికీ స్వచ్ఛమైన గాలి, నీరు, భూమిని అందించడానికి కృషి చేసే తమ సామర్థ్యాన్ని పెంచడానికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. తొలగింపు విషయంలో ఎటువంటి నిర్ణయాలు తీసుకోనప్పటికీ.. సంస్థ ఎప్పటికీ ప్రభావవంతంగా పని చేయడానికి మార్పులు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం చేసే అనవసరపు ఖర్చులను తగ్గించడానికి పనిచేస్తున్న మస్క్ నేతృత్వంలోని డోజ్ ఇప్పటికే అనేకమంది యూఎస్ ఎయిడ్ ఉద్యోగులపై వేటువేసింది. వృథా ఖర్చులను తగ్గించడానికి ప్రభుత్వ సంస్థల్లో పలువురు ఉద్యోగులను తొలగించడానికి చర్యలు తీసుకుంటోంది. డోజ్ నిర్ణయాలను ట్రంప్ సైతం సమర్థిస్తున్నారు. ఆయన తీసుకొన్న ఈ తొలగింపు నిర్ణయం శాస్త్రవేత్తల్లో భయాందోళన కలిగిస్తోంది.

వైసీపీకి మరో షాక్!

(మొదటి పేజీ తరువాయి)

రాజశేఖర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. అప్పటి నుంచి పార్టీ కార్యక్రమాలకు ఆయన దూరంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం రాజీనామా చేశారు. రాజశేఖర్ రాజీనామా చేస్తున్నట్లు తెలిసిన వెంటనే పలువురు ఆ పార్టీ నేతలు ఆనంద్ లాలీలో ఆయనతో మాట్లాడేందుకు యత్నించారు. రాజీనామా నిర్ణయాన్ని ఉపసంహరించుకు కోవాలని ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ కోరారు. ఇప్పటికే తాను నిర్ణయం తీసుకున్నానని వైసిపి నేతలకు మర్రి రాజశేఖర్ తేల్చి చెప్పారు.

వైసీపీ హయాంలో అడ్డగోలుగా టీచర్ల బదిలీలు

(మొదటి పేజీ తరువాయి)

పాలనలో పారదర్శకంగా వ్యవహరించామని లోకేశ్ పేర్కొన్నారు. "ఎన్నికల సమయంలో 1100 మంది ఉపాధ్యాయులను ఏకపక్షంగా బదిలీ చేశారు. కోర్టు జోక్యం చేసుకోవడంతో బదిలీలు రద్దు చేశారు. బదిలీల అంశంలో గడచిన బడ్జెట్‌లో అనేక ఇబ్బందులు తలెత్తాయి. అనేకసార్లు కోర్టులు జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఒక చట్టం తీసుకొచ్చి పారదర్శకంగా ఉపాధ్యాయ బదిలీలను చేపట్టాలనే లక్ష్యంతో పనిచేశాం" అని లోకేశ్ తెలిపారు.

ఐపీఎల్ ప్రారంభ వేడుకకు బాలీవుడ్ స్టార్లు

ధావన్, దిశా పటానీ స్పెషల్ డ్యాన్స్ షో జరగనుంది. అంతేకాకుండా, పంజాబ్ స్టార్ రాప్పర్ కరణ్ ఔజ్లా ప్రత్యేక షో చేయనున్నారు. అమెరికన్ పాప్ బ్యాండ్ వన్ రిపబ్లిక్ ప్రదర్శన కోసం ఆ బృందాన్ని సంప్రదించే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా.. మార్చి 22 నుంచి మే 25 వరకు ఐపీఎల్ 2025 సీజన్ అలరించనుంది. మొత్తం 74 మ్యాచులు 65 రోజుల పాటు జరుగుతాయి. తొలి మ్యాచ్ మార్చి 22న డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్- రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య ఈడెన్ గార్డెన్స్ వేదికగా ప్రారంభం కానుంది. మార్చి 23న ఉప్పల్ వేదికగా హైదరాబాద్ - రాజస్థాన్ జట్ల మధ్య పోరు ఉండనుంది. విశాఖలోని అంతర్జాతీయ క్రికెట్ మైదానానికి రెండు మ్యాచ్‌లను కేటాయిస్తూ ఐపీఎల్ కమిటీ నిర్ణయం తీసుకుంది. మార్చి 24న ఢిల్లీ - లఖ్‌నవూ, మార్చి 30న ఢిల్లీ- హైదరాబాద్ జట్ల మధ్య మ్యాచులు జరగనున్నాయి.

ప్రసాదం స్కీం పనులు పరిశీలించిన కలెక్టర్

సింహాచలం : శ్రీ స్వామివారిని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ హరేంధీర ప్రసాద్ దర్శించుకున్నారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి అధికారి కె .సుబ్బారావు ఆలయ స్థానాచార్యులు టి. రాజగోపాల్ , ప్రధాన అర్చకులు శ్రీనివాసరావులు వేద పండితులు నాదస్వర వేద మంత్రాలతో పూర్ణకుంభ స్వాగతం పలికి ముందుగా స్వామివారి కప్పస్తంభం అలింగనం బేదా మండపం ప్రదక్షణ స్వామివారి గర్భగుడి దర్శనం అనంతరము అమ్మవారి వద్ద ప్రత్యేక పూజ తదుపరి నాదస్వర వేదమంత్రాలతో వేద ఆశీర్వచనము అనంతరము ఏప్రిల్ 30వ తేదీన జరిగే చందనోత్సవంన కు అవసరమగు ఏర్పాట్లను ఆలయ కార్య నిర్వహణాధికారి కె.సుబ్బారావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు రాంబాబు దీక్ష , ఏఈ లతో కలసి ప్రసాదం స్కీం పనులను పరిశీలించారు స్వామివారి ఆలయంలో క్యూలైన్లు మరియు ఐస్గాండ్ వద్ద క్యూ కాంప్లెక్స్ స్వామివారి నిత్య అన్న ప్రసాదం ప్రసాదాలు తయారీ విభాగాలని పరిశీలించారు ప్రసాదం స్కీమ్ లో జరుగుచున్న పనులను పరిశీలించి ఏప్రిల్ 10వ తారీఖు నాటికి పనులన్నీ పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని టూరిజం డిపార్ట్మెంట్ వారిని ఆదేశించారు.

రూ.3,04,965 కోట్లతో తెలంగాణ బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)

గత ప్రభుత్వం 2 పడక గదుల ఇళ్లు ఇస్తామని ప్రజలకు నిరాశ మిగిల్చింది" అని చెప్పారు.

'మెగా మాస్టర్ ప్లాన్ 2050'

"రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు మెగా మాస్టర్ ప్లాన్ 2050 రూపొందించాం. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా కార్యాచరణ చేపడుతున్నాం. చైనా ప్లస్ వన్ వ్యూహంతో రాష్ట్రాన్ని గ్లోబల్ తయారీ కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. ప్రతి మండలంలో మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు ఏర్పాటు చేస్తాం. ఐకేపీ కేంద్రాల్లో కొన్న ధాన్యాన్ని మహిళా రైస్ మిల్లుల్లో మిల్లింగ్ చేయిస్తాం. ఆ బియ్యాన్ని ఎఫ్సీఐకి సరఫరా చేసే బాధ్యతను మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగిస్తాం. మండల మహిళా సమాఖ్యల ద్వారా ఆర్టీసీకి అద్దెకు 600 బస్సులు కేటాయిస్తాం. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చట్టాన్ని అమలు చేస్తున్న మొదటి రాష్ట్రం తెలంగాణ' అని ఆర్థిక మంత్రి వెల్లడించారు.

దేశానికే తలమానికంగా 'ఫ్యూచర్ సిటీ'

'ఓఆర్ఆర్ ఫేజ్-2 సీటి సరఫరా ప్రాజెక్టు చివరి దశకు చేరుకుంది. ఫేజ్-2 ద్వారా హెచ్ఎండీఏలో విస్తరించిన ప్రాంతాలకు తాగునీరు అందిస్తాం. హైదరాబాద్‌లో సమగ్ర వరద నీటివారుదల ప్రాజెక్టుకు రూ.5,942 కోట్లు కేటాయిస్తాం. దేశానికి తలమానికంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని రూపొందిస్తున్నాం. శ్రీశైలం- నాగార్జునసాగర్ రహదారుల మధ్య ఇది ఉంటుంది. 56 గ్రామాలు, 765 చదరపు కి.మీ విస్తీర్ణంలో దీన్ని ఏర్పాటు చేస్తున్నాం. ఫ్యూచర్ సిటీలో ఏఐ సిటీ, ఫార్మా హబ్, సోర్స్ట్రీ సిటీ, క్లీన్ ఎనర్జీ, ఇన్నోవేషన్ జోన్లు, మల్టీ మోడల్ కనెక్టివిటీ, ఎలక్ట్రిక్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ ఉంటాయి. ఈ ప్రాజెక్టును ఎఫ్సీడీఏ పర్యవేక్షిస్తుంది' అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

వివిధ రంగాలకు కేటాయింపులిలా..

- పంచాయతీరాజ్ శాఖ- రూ.31,605 కోట్లు
- వ్యవసాయశాఖ- రూ.24,439 కోట్లు
- విద్యాశాఖ- రూ.23,108కోట్లు
- మహిళా శిశుసంక్షేమశాఖ- రూ.2,862 కోట్లు
- పశు సంవర్ధకశాఖ- రూ.1,674 కోట్లు
- పౌరసరఫరాల శాఖ- రూ.5,734కోట్లు
- కార్మికశాఖ- రూ.900 కోట్లు
- ఎస్సీ సంక్షేమం: రూ40,232 కోట్లు
- ఎస్టీ సంక్షేమం- రూ.17,169 కోట్లు
- బీసీ సంక్షేమం- 11,405 కోట్లు
- చేనేత రంగానికి- రూ.371 కోట్లు
- మైనార్టీ సంక్షేమశాఖ- రూ.3,591 కోట్లు
- పరిశ్రమలశాఖ- రూ.3,527 కోట్లు
- ఐటీ రంగం- రూ.774 కోట్లు
- విద్యుత్ రంగం- రూ.21,221 కోట్లు
- వైద్య రంగం- రూ.12,393 కోట్లు
- పురపాలక రంగం- రూ.17,677 కోట్లు
- నీటి పారుదలశాఖ- రూ.23,373 కోట్లు
- రోడ్లు, భవనాల శాఖ- రూ.5,907 కోట్లు
- పర్యాటక రంగం- రూ.775 కోట్లు
- క్రీడలు- రూ.465 కోట్లు
- అటవీ, పర్యావరణం- రూ.1,023 కోట్లు
- దేవాదాయశాఖ- రూ.190 కోట్లు
- ఆరు గ్యారంటీలు- రూ.56,084 కోట్లు
- రైతు భరోసా- రూ.18వేల కోట్లు
- చేయూత పింఛన్లు రూ.14,861 కోట్లు
- ఇందిరమ్మ ఇళ్లు రూ.12,571 కోట్లు
- మహాలక్ష్మి పథకానికి రూ.4,305 కోట్లు
- గృహజ్యోతి- రూ.2,080 కోట్లు
- సన్నాలకు బోనస్ రూ.1,800 కోట్లు
- రాజీవ్ ఆరోగ్యశ్రీ- రూ.1,143 కోట్లు
- గ్యాస్ సిలిండర్ రాయితీ- రూ.723 కోట్లు
- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా- రూ.600 కోట్లు
- రాజీవ్ యువ వికాసం- రూ.6వేలకోట్లు
- ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రూ.100 కోట్లు

త్వరలోనే భారత్‌కు సునీత

• కుటుంబసభ్యుల వెల్లడి

గుజరాత్: సుదీర్ఘ నిరీక్షణ తర్వాత అంతరిక్షం నుంచి పుడమిని చేరుకున్నారు భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్. తొమ్మిది నెలల పాటు రోదసిలో చిక్కుకుపోయిన సునీత , బుచ్ విల్మోర్‌తో పాటు మరో ఇద్దరు వ్యోమగాములను తీసుకొచ్చిన స్పేస్‌ఎక్స్ క్రూ డ్రాగన్ 'ఫ్రీడమ్'.. బుధవారం తెల్లవారుజామున సురక్షితంగా ఫ్లోరిడా సముద్ర జలాల్లో దిగింది. వారి రాకను ప్రపంచమంతా ఉపిరి బిగబట్టి చూసింది. అమె క్షేమంగా భూమిని చేరుకోవడంతో భారత్‌లోని అమె పూర్వీకుల గ్రామంలో సంబరాలు మిన్నంటాయి. ఈ సందర్భంగా సునీత బంధువు ఒకరు మీడియాతో మాట్లాడారు. ఆమె త్వరలోనే భారతకు వస్తుందని తెలిపారు. 9 నెలల ఎదురుచూపుల తర్వాత సునీత సురక్షితంగా తిరిగిరావడంతో గుజరాత్‌లోని రీలాసన్‌లో ఆమె బంధువులు, గ్రామస్థులు బాణసంచా కాల్చి డ్యాన్సులు చేశారు. ఆమె బంధువు ఫాల్గుణి పాండ్య గ్రామంలో దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "సునీత కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నాం. ఆమె భూమిపై దిగిన క్షణాలు అపురూపం. అంతా సాఫీగా సాగినందుకు ఆనందంగా ఉంది. ఎలాంటి సవాళ్లెన్నైనా ఆమె ఎదుర్కోగలదు. మా అందరికీ ఆమె ఆదర్శం" అని తెలిపారు. ఇక, బుధవదంతా సునీతకు ఫ్యామిలీ టైమ్ అని ఫాల్గుణి పేర్కొన్నారు. త్వరలోనే ఆమె భారతకు రానున్నట్లు సూచనప్రాయంగా వెల్లడించారు. "మేమంతా కలిసి వెకేషన్ ప్లాన్ చేస్తున్నాం. సునీత అంతరిక్షంలో ఉన్నప్పుడు కూడా మేం ఆమెతో టచ్‌లోనే ఉన్నాం. ఇబీవల నేను మహాకుంభమేళాకు వెళ్లగా ఆ విశేషాలను రోదసి నుంచే అడిగి తెలుసుకున్నారు" అని వెల్లడించారు. భారత సంతతికి చెందిన న్యూరోఅనాటమిస్ట్ దీపక్ పాండ్యా, స్టెడీస్ అమెరికన్ ఉర్సులిన్ బోనీలకు 1965 సెప్టెంబర్ 19న ఒహయోలో సునీత జన్మించారు. పాండ్యా దంపతులకు ముగ్గురు సంతానం కాగా.. సునీత చిన్న కుమార్తె. దీపక్ పాండ్యా గుజరాత్‌లో జన్మించారు.

హైదరాబాద్ యువకుడికి రూ.3 కోట్ల వార్షిక వేతనం

హైదరాబాద్ (విశాఖ సమాచారమ్) : హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్ చిత్రా లేఅవుట్‌కు చెందిన జి.సాయిదివేశ్ దొరది అమెరికాలోని ప్రముఖ చిప్ తయారీ సంస్థ ఎన్విడియాలో రూ.3 కోట్ల వార్షిక వేతనంతో ఉద్యోగం సాధించాడు. ప్రస్తుతం ఇతను కాలిఫోర్నియాలో ఉద్యోగం చేస్తున్నట్లు ఆయన తండ్రి కృష్ణమోహన్ మంగళవారం వెల్లడించారు. సాయిదివేశ్ తండ్రి కృష్ణమోహన్ స్థిరాస్తి వ్యాపారం చేస్తుండగా, తల్లి శైలజ.. రమాదేవి పబ్లిక్ స్కూల్‌లో టీచరుగా పదేళ్లు పాటు పనిచేశారు. వీరికి ఇద్దరు కుమారులు. వారిలో పెద్ద కుమారుడు సాయిదివేశ్ విద్యాభ్యాసం ఐదో తరగతి నుంచి పదో తరగతి వరకు రమాదేవి పబ్లిక్ స్కూల్‌లో కొనసాగింది. ఎనిమిదో తరుణ్రేణిలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఇంజినీరింగ్ చదివాడు. అక్కడే న్యూటానిక్స్ కంపెనీలో రూ.40 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం సాధించాడు. అనంతరం లాస్ఏంజెలెస్‌లోని యూనివర్సిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియాలో క్లౌడ్, ఏఐ టెక్నాలజీలో ఎంఎస్ పూర్తిచేసిన సాయిదివేశ్.. ఎన్విడియా కంపెనీలో డెవలప్‌మెంట్ ఇంజినీర్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. సైన్ ఆన్ బోనస్, స్టాక్ యూనిట్లతో కలిపి తన కుమారుడికి వార్షిక వేతనం రూ.3 కోట్లు రావడం సంతోషంగా ఉందని దివేశ్ తండ్రి కృష్ణమోహన్ తెలిపారు. చిన్నప్పటి నుంచీ చదువుల్లోనే కాకుండా.. క్రీడలు, ఇతర పోటీల్లోనూ ముందుండేవాడని, ప్రస్తుతం ఏఐ ఆధారిత యాప్‌ను అభివృద్ధి చేస్తున్నాడని వివరించారు.

కేజీబీవీల్లో ప్రవేశాలకు 22 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

అమరావతి: ఏపీలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో ప్రవేశాలకు మార్చి 22 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు సమగ్ర శిక్షా ఎస్సీడీ బి.శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్రంలోని 352 కేజీబీవీల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6, 11 తరగతులల్లో ప్రవేశాల కోసం, 7, 8, 9, 10, 12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నట్లు చెప్పారు. ఆన్‌లైన్ దరఖాస్తులు మార్చి 22 నుంచి ఏప్రిల్ 11 వరకు అందుబాటులో ఉంటాయన్నారు. అనాథలు, ఐడి ఐయట పిల్లలు, డ్రాపౌట్స్ (ఐడి మానేసిన వారు) పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, బీపీఎల్ పరిధిలోని బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కోసం పరిగణనలోకి తీసుకుంటామన్నారు. దరఖాస్తులు https://apkgbv.apcfss.in ద్వారా పొందవచ్చని సూచించారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ ద్వారా మెసేజ్ పంపుతామన్నారు. పూర్తి వివరాలు సంబంధిత పాఠశాల నోటిఫికేషన్ బోర్డులో నేరుగా చూడవచ్చని, సందేహాలకు 70751-59996, 70750-39990 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

బిల్ గేట్స్‌తో అద్భుత సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

జరిగిందన్నారు. అధునాతన సాంకేతికత పరిజ్ఞానాల వినియోగ అవకాశాలను పరిశీలించామన్నారు. పీ4, స్వర్ణాంధ్ర 2047 దార్శనికత సహకారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ లక్ష్యసాధనలో గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యం కీలక పాత్ర పోషిస్తుందని విశ్వసిస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు.

సేఫ్‌గా దివి నుంచి భువికి..

(మొదటి పేజీ తరువాయి)

క్రూ డ్రాగన్ వ్యోమనౌక తలుపు (హ్యాచ్) మూసివేత ప్రక్రియ జరిగింది. ఉదయం 10.15 గంటలకు క్రూ డ్రాగన్.. ఐఎస్ఎస్‌లో విడిపోవడం (అన్‌డాకింగ్) మొదలైంది. 10.35 గంటలకు పూర్తిగా విడిపోయింది. భూమి దిశగా 17 గంటల ప్రయాణాన్ని మొదలుపెట్టింది. ఇందుకోసం పలుమార్లు రాకెట్ ప్రజ్వలన విన్యాసాలు చేపట్టింది. ఆ వెంటనే- భూమిపై ల్యాండింగ్ కోసం క్రూ డ్రాగన్ ముందుభాగంలోని నాలుగు డ్రాకో ఇంజిన్ ప్రజ్వలన మొదలైంది. ఏడున్నర నిమిషాలపాటు ఈ ప్రక్రియ కొనసాగింది. తర్వాత భూ వాతావరణంలోకి ప్రవేశం (రీ ఎంట్రీ) కోసం కోన్ భాగాన్ని వ్యోమనౌక మూసివేసింది. రీ ఎంట్రీ సమయంలో తలెత్తే తీవ్రస్థాయి వేడి నుంచి వ్యోమగాములను సురక్షితంగా ఉంచే వ్యవస్థ ఆన్ అయింది. రీ ఎంట్రీ సమయంలో భూ వాతావరణంలోకి వ్యోమనౌక చాలా వేగంగా ప్రవేశించింది. ఆ రాపిడి కారణంగా ఏకంగా 1650 డిగ్రీల సెంటిగ్రేడ్ వేడి ఉత్పన్నమై.. వ్యోమనౌక చుట్టూ ప్లాస్మా పేరుకుపోయింది. దాంతో కొంతసేపు వ్యోమనౌకతో కమ్యూనికేషన్ తెగిపోయి (రేడియో సైలెన్స్) ఉత్కంఠ ఏర్పడిరది. వ్యోమనౌక చుట్టూ ఉష్ణ కవచం సమర్థంగా పనిచేసి.. ఆ వేడిని తట్టుకుంది. రీ ఎంట్రీ తర్వాత రేడియో సైలెన్స్‌ను ఛేదిస్తూ కమాండర్ నిక్ హేగ్ మాట్లాడటంతో... కమాండ్ సెంటర్‌లో అందరిలో ఆనందం వెల్లివిరిసింది. సాగర జలాలకు 18 వేల అడుగుల ఎత్తులో ఉండగా వ్యోమనౌకలోని రెండు డ్రోగ్‌చూట్లు విచ్చుకున్నాయి. ఆ సమయంలో వ్యోమనౌక వేగం గంటకు 560 కిలోమీటర్లు. డ్రోగ్‌చూట్లు సమర్థంగా పనిచేయడంతో క్రూడ్రాగన్ వేగం గణనీయంగా తగ్గిపోయింది. వ్యోమనౌక వేగం గంటకు 190 కిలోమీటర్లకు చేరుకోగానే.. సాగర జలాల నుంచి 6,500 అడుగుల ఎత్తులో రెండు ప్రధాన పారాచూట్లు విచ్చుకున్నాయి. డ్రోగ్‌చూట్లు, పారాచూట్లు క్రూ డ్రాగన్ వేగానికి సమర్థంగా కళ్లెం వేయడంతో కమాండ్ సెంటర్‌లో చప్పట్లు మార్మోగాయి. ఆపై ఫ్లోరిడాలోని తలహాసీ తీరంలో సముద్ర జలాల్లో వ్యోమనౌక నెమ్మదిగా దిగింది. నిమిషాల వ్యవధిలోనే స్పీడ్‌బోట్లలో అక్కడికి రికవరీ సిబ్బంది దూసుకొచ్చారు. పరిస్థితులన్నీ సాధారణ స్థితిలోనే ఉన్నాయని నిర్ధారించుకున్నాక.. వ్యోమనౌకను మేగన్ నౌకపైకి చేర్చారు.

ఆపై- లోపల ఉన్న సలుగురు వ్యోమగాములను స్పేస్‌ఎక్స్ సిబ్బంది జాగ్రత్తగా బయ్యకుతీసి బయటకు తీసుకొచ్చారు. తొలుత కమాండర్ నిక్ హేగ్, ఆ తర్వాత వరుసగా అలెగ్జాండర్, సునీతా విలియమ్స్, విల్మోర్ వ్యోమనౌక నుంచి బయటకు వచ్చారు. క్రూ డ్రాగన్ నుంచి బయటకు రాగానే సునీత.. ఆనందంతో చేతులు ఊపుతూ అభివాదం చేశారు.

కొన్నాళ్లు జీవితం భారమే ..

నేల నుంచి 400 కిలోమీటర్ల ఎత్తులోని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో వ్యోమగాములు భారరహిత స్థితిలో తేలియాడటం మనకు సరదాగా అనిపించొచ్చు. అయితే గురుత్వాకర్షణ లేమి వల్ల దీర్ఘకాల రోదసియాత్రికుల ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది. ఎముకలు, కండరాల సాంద్రత తగ్గిపోవడం వంటి సమస్యలు ఎదురుకావొచ్చు. దీనికితోడు భూమికి తిరిగొచ్చాక గురుత్వాకర్షణ శక్తికి వారు తిరిగి అలవాటుపడటం అంత సులువు కాదు. ఈ క్రమంలో వారు నిలబడటం, చూపును స్థిరంగా ఉంచడం, నడక, పక్కకు తిరగడం వంటి చర్యల్లో ఇబ్బందులు ఎదుర్కొంటారు. నేలపై జీవనానికి అలవాటుపడటానికి సునీతా విలియమ్స్, ఇతర వ్యోమగాములకు కొన్నివారాల సమయం పడుతుంది.

ఎముకలు, కండరాలు..

గురుత్వాకర్షణ లేమి వల్ల వ్యోమగాములు రోదసిలో ఉన్నప్పుడు నడక, కదలికల కోసం ఎక్కువగా శ్రమించాల్సిన అవసరం ఉండదు. ఫలితంగా వారి ఎముకలు, కండరాలపై భారం ఉండదు. అందువల్ల వాటిలో క్షీణత మొదలవుతుంది. రోదసిలో ఎముకల కణజాలాలు తమ తీరుతెన్నులను మార్చుకుంటాయి. కొత్త ఎముక కణజాలాన్ని నిర్మించే కణాలు నెమ్మదిస్తాయి. పాత ఎముక కణజాలాన్ని విచ్ఛిన్నం చేసే ప్రక్రియ మాత్రం యథావిధిగా సాగుతుంది. అందువల్ల వ్యోమగాముల్లో ఎముక సాంద్రత తగ్గిపోతుంది. సరైన జాగ్రత్తలు తీసుకోకుంటే.. రోదసిలో ఉన్న ప్రతి 30 రోజుల కాలానికి వ్యోమగాముల ఎముకలు 1-2 శాతం మేర సాంద్రతను కోల్పోతాయి. ఆరు నెలల కాలంలో అది 10 శాతానికి పెరగొచ్చు. భూమి మీద పృథుల్లో ఏటా 0.5 నుంచి 1 శాతం మేర ఇలాంటి క్షీణత ఉంటుంది. ఈ సమస్య వల్ల వ్యోమగాములకు ఎముకలు విరిగే ముప్పు ఎక్కువ. అవి నయం కావడానికీ ఎక్కువ కాలం పడుతుంది. భూమికి తిరిగొచ్చాక వ్యోమగాముల్లో ఎముక సాంద్రత తిరిగి సాధారణ స్థాయికి రావడానికి నాలుగేళ్లు వరకూ పట్టొచ్చు. ఎముకల క్షీణతను తగ్గించుకోవడానికి వ్యోమగాములు ఐఎస్ఎస్‌లో కఠోర వ్యాయామాలు చేస్తుంటారు. రోజుకు కనీసం రెండు గంటలపాటు ట్రెడ్‌మిల్ లేదా స్థిర సైకిల్‌పై కసరత్తులు చేయాలి.

శరీరంపై గురుత్వాకర్షణ బలం లేకుంటే కండరాలూ బలహీనపడతాయి. కూర్చున్నప్పుడు, నిలబడ్డప్పుడు మన భంగిమకు తోడ్పడే వీపు, మెడ, పిక్కలు వంటి భాగాల్లోని కండరాలపై ఎక్కువ ప్రభావం పడుతుంది. రోదసిలో రెండువారాలు గడిపాక కండరాలు 20 శాతం వరకూ క్షీణించొచ్చు. 3-6 నెలలు గడిపితే అది 30 శాతానికి చేరొచ్చు.

సముద్రంలో దిగిన క్రూ డ్రాగన్ వ్యోమనౌక వద్దకు చేరుకున్న స్పీడ్ బోట్

దెవిలోని వెస్టిబ్యులర్ అవయవం.. గురుత్వాకర్షణకు సంబంధించిన సమాచారాన్ని మెదడుకు చేరవేస్తుంది. తద్వారా.. మనం భూమి మీద నడిచేటప్పుడు తుళ్లిపడిపోకుండా స్థిరంగా ఉంచడంలో కీలకమైన వ్యవహరిస్తుంది. రోదసిలోని భారరహిత స్థితి వల్ల వెస్టిబ్యులర్ అవయవాలకు అందే సమాచారం మారిపోతుంది. దీనివల్ల మెదడులో గందరగోళ పరిస్థితి ఎదురవుతుంది. ఇది 'స్పేస్ సిక్‌నెస్'కు దారితీస్తుంది. దీనివల్ల కళ్లు తిరగడం, తలనొప్పి, కడుపులో వికారం, వాంతులు వంటి సమస్యలు తలెత్తుతాయి. భూమికి తిరిగొచ్చాక వ్యోమగాములపై గురుత్వాకర్షణ ప్రభావం తిరిగి మొదలవుతుంది. ఫలితంగా కొన్నిసార్లు వారిలో 'గ్రావిటీ సిక్‌నెస్' ఉత్పన్నమవుతుంది. ఈ రుగ్మత లక్షణాలు.. స్పేస్ సిక్‌నెస్‌నను పోలి ఉంటాయి.

కంటి చూపు.. రక్తప్రసరణ వ్యవస్థ

వ్యోమగాముల తలభాగంలో అధికంగా చేరే ద్రవాల్లో కొంత కంటి వెనుక భాగంలో, ఆప్టిక్ నాడి చుట్టూ కూడా తిష్ఠవేయవచ్చు. దీనివల్ల దృష్టిలోపాలు తలెత్తవచ్చు. కంట్లో నిర్మాణపరమైన మార్పులకూ ఆస్కారం ఉంది. భూమి మీద గురుత్వాకర్షణ శక్తి.. రక్తం, ఇతర ద్రవాలను శరీరంలోని దిగువ భాగాల్లోకి లాగుతుంది. గుండె వాటిని పైకి పంప్ చేసేలా చూస్తుంది. రోదసిలో ఈ ప్రక్రియ గందరగోళానికి లోనవుతుంది. ఫలితంగా శరీర ఎగువ భాగంలో సాధారణం కన్నా ఎక్కువగా రక్తం, ద్రవాలు పేరుకుపోతాయి. దీనివల్ల కొందరు వ్యోమగాములు ఒకింత ఉబ్బిపోయినట్లు కనిపిస్తారు. తలలోనూ రక్తం, ద్రవాలు పేరుకుపోతాయి. ఇది విరికిడి సమస్యకు దారితీయవచ్చు. రోదసిలో గుండె ఆకృతి కూడా మారుతుంది. కండరాల క్షీణత వల్ల రక్తనాళాలు కుంచించుకుపోయే ప్రమాదం ఉంది. భూమికి తిరిగొచ్చాక రక్తపోటును నియంత్రించడం కష్టమవుతుంది.

భూకక్ష్యలోని రేడియాధార్మికత వల్ల వ్యోమగాముల్లో తెల్లరక్త కణాలు తగ్గిపోయే ప్రమాదం ఉంది. ఫలితంగా వారిలో రోగ నిరోధక వ్యవస్థ బలహీనపడొచ్చు. రేడియాధార్మికతకు ఎక్కువగా లోనుకావడం వల్ల వ్యోమగాములకు దీర్ఘకాల సమస్యలు ఉత్పన్నం కావచ్చు. క్యాన్సర్, నాడీ క్షీణత వ్యాధుల ముప్పు పెరగొచ్చు.

21న ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో రక్తదాన శిబిరం

జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):- జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్, రెడ్ రిబ్బన్ క్లబ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పాడేరు బ్రాంచ్ వారి సహకారం తో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు ఈ నెల 21న శుక్రవారం పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ డాక్టర్ వానుమ చిట్టబ్బాయి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇందులో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రక్తదానంపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. యువతీ యువకులు ఆసక్తిగా పాల్గొని ఈ రక్త దాన శిబిరాన్ని విజయవంతం చేయాలని వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పిఎన్ రసూల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఎసీ కోఆర్డినేటర్ పి కోటేశ్వరరావు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జానకిరామ్, జి.గౌరీ శంకర్రావు, అచ్యుత్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఉడ్స్ (యూస్) లో పరిశ్రమలు రిజిస్ట్రేషన్ లకు ఆహ్వానం

జిల్లా పరిశ్రమల అధికారి రవిశంకర్

జి.మాడుగుల/పాడేరు, (విశాఖ సమాచారమ్):- ఉద్యమ్ (యూస్) లో పరిశ్రమలు రిజిస్ట్రేషన్ లకు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల అధికారి రవిశంకర్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లా కలక్టరు ఆదేశాల మేరకు, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జిల్లా లో పరిశ్రమల సర్వేను గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల నమోదు చేయడం జరిగినదని తెలిపారు. సర్వే లో నమోదు చేయని యూనిట్లు కు ప్రత్యక వర్క్ షెడ్ ద్వారా ఉద్యమ్ యాప్ లో రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందిని పేర్కొన్నారు. వారి యొక్క ఫోన్ నెం., పాన్, ఆధార్ కార్డులు మరియు బ్యాంకు ఖాతా కాపీతో తేది 20-03-2025న అరకువ్యాలి యం పి డి ఒ కార్యాలయం లో ఉదయం 10:00 గంటలు నుండి సాయంత్రం 5:00 గంటలు వరకు నమోదు చేసుకోగలరని తెలిపారు. ఈ రిజిస్ట్రేషన్ వలన పరిశ్రమలు కు బ్యాంకు రుణాలు, రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ రాయితీలు పొందవచ్చిని మరియు వారు మార్కెటింగ్ సదుపాయాలు పొందవచ్చని తెలిపారు. కావున అన్ని వ్యాపార, పరిశ్రమల, సేవా రంగ సంస్థల ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోగలరని కోరారు.

హోం మంత్రి అనిత పుట్టిన రోజున

ఉచిత కంటి వైద్య శిబిరం

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):- అచ్యుత్ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "హైమ నేత్రాలయం" పాయకరావుపేట వారిచే "హోంమంత్రి వర్యులు వంగలపూడి అనిత" పుట్టినరోజు సందర్భంగా 23-03-2025 ఆదివారం నాడు ధర్మవరం-అగ్రహారం దుర్గమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో "ఉచిత కంటి వైద్య శిబిరం" నిర్వహించబడునను అని ఫౌండేషన్ వారు బుధవారం తెలిపారు.

Spoken English -5

CONVERSATION BETWEEN RAILWAY-ENQUIRY AND PASSENGER

Railway-Enquiry: Good Morning.- శుభోదయం.

Passenger: Good Morning.- శుభోదయం.

Railway-Enquiry: Yes please, how can I hep you?- అవును, దయచేసి మీకు నేను ఎలా సహాయపడగలను?

Passenger: I lost my luggage on the train yesterday.- నిన్న రైలులో నా లగేజీను పోగొట్టుకున్నాను.

Railway-Enquiry : Which train did you board? - మీరు ఏ రైలు ఎక్కారు?

Passenger : I was in Shatabdi Express from Delhi to Mumbai.- ఢిల్లీ నుండి ముంబాయి వెళ్ళే శతాబ్ది ఎక్స్ ప్రెస్ లో వున్నాను.

#;Railway-Enquiry : At what time did you board the train?- ఏ సమయంలో మీరు రైలు ఎక్కారు?

Passenger : I boarded the train in the morning at 10 o' clock.- ఉదయం 10 గంటలకు రైలు ఎక్కాను.

Railway-Enquiry: Could you please tell me in brief about your luggage? - మీ లగేజీ గురించి క్లుప్తంగా చెప్పగలరా?

Passenger : It was an American Tourister bag. Dark Red in colour. It also has a big tag "R" letter written on it.- అది అమెరికన్ టూరిస్ట్ బ్యాగ్. డార్క్ రెడ్ కలర్లో వుంటుంది.దాని మీద ఆర్ అనే అక్షరం రాయబడి వుంటుంది.

Railway-Enquiry : Could you please show me your ticket?- మీ టికెట్ ను చూపగలరా??.

#:Passenger: Sure sir, here it is.- సరే సార్, ఇక్కడ వుంది.

Railway-Enquiry: I also need your ID proof to register your complaint.- మీ ఫిర్యాదు నమోదు చేయడానికి మీ ఐడీ ప్రూఫ్ కావాలి.

Passenger: Sir, here is my ID proof.- ఇదిగో సార్ నా ఐడీ ప్రూఫ్.

Railway-Enquiry: We will be in touch with you as soon as we get any time - మాకు సమయం చిక్కినప్పుడు మీకు అందుబాటులో వుంటాము.

Passenger : Thank you, sir. I will be waiting anxiously for your call -: ధన్య వాదాలు సార్, మీ ఫోన్ కాల్ కోసం ఆతృతగా ఎదురు చూస్తాను.

By Dr.P.V.Ram, 9553574250

ఈస్ట్ కోస్ట్ రైల్వే,

టెండరు ప్రకటన నెం. eT-BR-WAT-04-2025, తేది. 12.03.2025

ఏపి పేరుతో వాట్సాప్ డేటింగ్ లో దూసి-పాంచూరు స్టేషన్ నందు లంగరువేయ పని పైన కి.మీ.755/27-756/1 వద్ద ఇంపార్టెంట్ బ్రిడ్జి నెం. 1383 ఆర్ (6x45.7M + 1x41.7M) యొక్క మేజర్ స్పాన్ (కమిన్ వెడ్ గిర్డర్) నందు 45.7M మందము 41.7M స్కిన్స్ కొరకు విభిరుగాశ్వ డిజైన్ కాన్సుకటివిస్, మరియు ప్రాయిర్స్ తయారు చేయుట మరియు రాళ్లు చేయుట తోపాటు బిన్ లు, బ్యాక్ అప్ వాటర్ ప్రెగా తోపాటుగా బేరింగలు DSDC ప్రాపికి మందము 25T యాక్సిల్ లోడుతకు సరిపోలే పరిస్థితితో తాజా రైల్వే లోన్ మార్గదర్శకాలు మరియు IRS, BIS, IRBR, IRBC మరియు ఇతర బ్రిడ్జి రూల్స్ ప్రకారం, స్థలం పరిస్థితికి లభ్యమైన 1200 మంచి 1300 MM లకు మధ్యన వేసిన రైల్ టాప్ మరియు ప్రస్తుతమున్న బెడ్ బ్లాకు టాప్ ఎత్తుకు దృష్టిలో ఉంచుతూనూ, మరియు సంబంధిత IRS/IS కోడ్స్ ప్రకారం బెరింగ్ కొరకు డిజైన్ మరియు లోడ్ టేబుల్ రైల్వే RDSO మార్గదర్శకాలు ప్రకారం ఉంటూ మరియు కాంపోనెంట్ రైల్వే లభ్యాలకి వారికి అనుమతికి దాఖలు చేయుట.

సుమారు పని విలువ: ₹ 99,12,000.00, బయానా: ₹ 1,98,200/-. పని పూర్తి చేయు కాలం: 04 (నాలుగు) నెలలు.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 08.04.2025 లో 1500 గంటలకు.

మరుసటి పనిదినం మధ్యాహ్నం 1500 గంటలకు తెరవబడును. టెండరు సంబంధించిన వివరాలు, సవరణలు లేదా టెండరు రద్దు వివరాలు మరియు సంస్థ టైలర్ షీట్స్, ఫైల్, నమూనాలతో అందుబాటులో ఉన్నవి. మీకు అర్హతగలవారు, అర్హత లేని మార్గములో ఉన్న చెల్లుబాటు కాకపోవు పరిస్థితులకు సంబంధించి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి. పై టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు నమూనాలతో పాటు www.ireps.gov.in వెబ్సైట్ నందు లభ్యమవుతుంది.

సూచన: పత్రికా సమావేశం నిర్వహించబడుతుంది ఈ టెండరుకు సంబంధించిన ప్రశ్నలు / సవరణలు కోసం టెండరు జారీచేసిన తేదీకి 10 (పది) రోజుల మందుగా ఈ టెండరుకు బిడ్డింగ్ కలిగిన వారు టెండరుకు సంబంధించిన వివరాలను వెబ్సైట్ లో చూడవలసిన బాధ్యత కలిగి ఉన్నారు.

సీనియర్ డివిజనల్ కంటెనీయ (స్ట్రక్చర్) వాల్తేరు

PR-1100/P/24-25

హిజ్రా హత్యకు కారకుడైన దోషికి కఠిన శిక్ష పడాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- అనకాపల్లి పరిసర ప్రాంతాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా బయ్యవరం అండర్ బ్రిడ్జి వద్ద హిజ్రా శరీర భాగాలను ముక్కలు ముక్కలుగా చేసి హత్య చేయడం ప్రజల్లో తీవ్ర కలకలం రేపింది ఇటువంటి హత్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, హత్య చేసిన సైకోను కఠిన సెక్షన్లను పెట్టి ఉరిశిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని మాజీ శాసన మండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు పోలీస్ అధికారులను కోరారు. అనకాపల్లి పట్టణం 80 డివిజన్ లో బోయ వీధికి చెందిన హిజ్రాను చంపిన విషయం తెలుసుకొని డీఎస్పీ కార్యాలయంలో పోలీస్ అధికారులు సీఐ ఎస్సైల ద్వారా జరిగిన దారుణమైన విషయాన్ని తెలుసుకొని హంతకుడికి కఠిన శిక్ష పడాలని, మరో సంఘటన జరగకుండా ఉండాలంటే ఇటువంటి వాళ్లకు ఉరిశిక్ష సరియైనదని అప్పుడే హత్య చేయడానికి భయపడతారని, టెక్నాలజీ పెరిగిపోవడంతో యూట్యూబ్, సినిమాలు, నేర ప్రవృత్తి కలిగిన విషయాలు తెలుసుకుని, మీడియాలో జరిగిన సంఘటనలు కూడా పరిగణలోకి తీసుకొని హత్యలు చేయడానికి భయపడడం లేదని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే, పోలీసులు పర్యవేక్షణ రాత్రి సమయంలో నాగులపల్లి జంక్షన్ నుండి విశాఖపట్నం జంక్షన్ వరకు అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని చర్చ జరుగుతుందని దీనిపైన నిఘా పెంచాలని పోలీస్ అధికారులను కోరారు. అక్రమ సంబంధాల వల్ల ఇటువంటి చర్యలకు ఎక్కువగా పాల్పడుతున్నారని దోషులకు సరైన శిక్ష పడినప్పుడే ఇటువంటి సంఘటన జరగకుండా ఉండే అవకాశం ఉందని పోలీసు అధికారులకు నాగ జగదీష్ విజ్ఞప్తి చేశారు.

రోడ్లు వెడల్పు చెయ్యటం అంటే కూల్చటం కాదు

మచిలీపట్టణం, (అర్ఎస్ఐ): గడచిన పదిహేను రోజుల్లో మచిలీపట్టణం నగరపాలక సంస్థ అధికారులు రహదారులను ఆక్రమించుకుని డ్రైన్ ల మీదకూడా పక్క కట్టడాలు నిర్మించి నగరంలో డ్రైన్ లు వున్న ఆనవాళ్లు కూడా లేకుండా చేసేసిన వాటిని బయటకు తెచ్చారు.చిన్నరకి అలాంటి వాటిని తొలగించి ఈ తరవు వారికి అక్కడ డ్రైన్లు ఉన్నాయనే విషయం తెలియచెప్పారు. ఇక నగరం లో చిన్న పాటి వర్షం వచ్చినా రోడ్లు మునగవు అన్న వారి సంతోషం అవిరికాక ముందే తిరిగి మళ్ళీ తొలగించిన ప్రదేశంలో కొట్లు పెట్టేసి ట్రాఫిక్ కి పూర్తిలా అంతరాయము కలిగిస్తున్నప్పటికీ అటు మున్సిపల్ శాఖ అధికారులు కాని, ఇటు పోలీస్ శాఖ గాని పట్టించుకున్న దాఖలాలు లేవు. మరి అలాంటప్పుడు దుకాణాలు తొలగించటం ఎందుకు తిరిగి వాటిని యధా విధిగా రోడ్ మార్జిన్ లో కి పెడితే చూస్తూ ఉండటం ఎందుకు అని నగర ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

పానీ తొలగించటము అనవరమైన కోనేరు సెంటర్ నుండి బస్ స్టాండ్ సెంటర్ వరకు కనీసం గజం డ్రైన్ కూడా కన్పించదు. ఫలితంగా చిన్న వర్షానికి రోడ్లు వరద నీటిలో చిక్కుకుని ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతుంది. మరి బస్ స్టాండ్ నుండి కోనేరు సెంటరు వరకు ద్రువ్వపై కూడా మెట్లు షాపులు నిర్మిస్తే ఎందుకు తొలగించలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇక కెనడి రోడ్ లో రోడ్ ఎందుకు ఇరుకుగా రెండు కార్లుకూడా తప్పుకోలేని విధంగా మారిపోయాయి. అంటే ఆక్రమణలు దారుణంగా జరిగినట్లు రుజువు అవుతోందని, కలెక్టర్ బంగ్లా ముందు ఎన్ని అడుగులు ఉంది, అదే రోడ్ పొందూ హైస్కూల్ నుండి జువ్వారుపేట, చింతగుంటపాలెం వరకు ఎంత ఉందొ సర్వే చేసి పట్టణంలో ఆక్రమణలు తొలగించాలిసి వుంది అనేది నగర ప్రజల ఆకాంక్ష.

ఇక లక్ష్మీ టాకీస్ సెంటర్ లో ఒక హోటల్ నుండి వ్యర్థాలు డ్రైన్లోకలసి ఆ నీరు పోయే దారిలేక కుళ్ళి వచ్చే దుర్గంధం, దానిలో పేరుకుపోయే బాక్టీరియా వలన పక్కన వున్న హోటల్లో తినబందారాలు తినే వారికి ఎలాంటి రోగాలొస్తాయో పెరుమాళ్ళకే ఎరుక.ఇంత అపరిశుభ్ర వాతావరణంలో హోటల్ నడపటం పట్ల అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనపడుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఇక కోట్లు కొట్టటం ఎందుకు, తిరిగి పెట్టుకుంటే ప్రేక్షక పాత్ర ఎందుకు అని నగర ప్రజలు అగ్రహిస్తున్నారు. ఇప్పటికైనా ఒకదారికి నగరం రావాలంటే మెప్పు కబుర్లతో గడవదు, కఠిన వైఖరి ఉండాలి. అందుకు నగరపాలక సంస్థ కమిషనర్ గా ఐ ఏ ఎస్ అధికారి ఉండాలి.

నిబంధనలు పాటించని క్వారీ వాహనాలు సీజ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో): నిబంధనలు పాటించని రాయిని రవాణాచేసే క్వారీ వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ హెచ్చరించారు. బుధవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో అధికారులు, క్వారీలు మరియు లారీల యజమానుల అసోసియేషన్ లతో రోడ్డు ప్రమాదాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో క్వారీ లారీలు మూలంగా దారుణమైన ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, అధిక లోడుతో వెళ్లి రైల్వే అండర్ బ్రిడ్జి డీకానడం మూలంగా రైల్లు రాకపోకలకు అంతరాయం కలిగిందని, ఇక మాండు ఇటువంటివి జరిగితే వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తీవ్ర హెచ్చరిక చేసారు.నిబంధనలు పాటించ కుండా ప్రమాదాలకు కారణమవుతున్న క్వారీ వాహనాలపై కఠిన చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదే శించారు. నిబంధనలు ప్రకారం నడుచుకొన పోతే జిల్లాలో క్వారీ వాహనాలను పూర్తిగా నిలుపుదల చేయడం జరుగుతుందని తెలి పారు. రోడ్లు ప్రజల సౌకర్యార్థం వేయడం జరిగిందని, భారీ వాహనాలు ఇష్టారా జ్యంగా తిరిగి ప్రజల ప్రాణాలు, ఆస్తులకు నష్టం కలిగిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చ రించారు. భారీ వాహనాలు నిబంధనలు మేరకు మాత్రమే సరుకులు తీసుకువెళ్లాలని, అధిక లోడు, మితిమీరిన వేగం అను మతించబడదని తెలిపారు. శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన డ్రైవర్లను మాత్రమే నియ మించుకోవాలని, వారు కూడా నిబంధనలు పాటించేలా నియంత్రించాలన్నారు. వాహనాలు అరవై కిలోమీటర్లకు మించి వేగంతో వెళ్లకూడదని, క్వారీలు ఉదయం నుండి సాయంత్రం వరకు మాత్రమే పనిచేయాలన్నారు. పట్టణం లోనికి, ఇతర మార్గాలలోనికి ప్రవేశించకుండా వారికి నిర్దేశించిన మార్గంలో మాత్రమే రవాణా చేయాలని తెలిపారు.రాంబిల్లి నావల్ బేస్, జాతీయ రహదారుల అధికారులు వారికి అవసరమైన మెటీరియల్ తీసుకొని అధికలోడుతో వచ్చే వాహనాలను నియంత్రించాలని, వారు కూడా వాహనాల రవాణాపై పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అనుమతి లేని మైనింగుపై విజిలెన్స్ దాడులు నిర్వహించాలని విజిలెన్స్, పోలీసు, రవాణాశాఖ అధికారులను, అక్రమ మైనింగు సమావారం అందించని క్షేత్ర స్థాయి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. అధికలోడు, అధికవేగం, రాంగ్ రూట్ లో ప్రయాణించే వాహనాలను పై చర్యలు తీసుకోవాలని పోలీసుశాఖ, రవాణాశాఖ అధికారులకు తెలిపారు. తీసుకున్న చర్యలపై వారం రోజులలో నివేదిక సమ ర్పించాలన్నారు. క్వారీల నుండి భారీ వాహనాల రవాణాకు ప్రతికాదిత ప్రత్యా మ్నాయ మార్గం పనులు త్వరగా మొదలు పెట్టి పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, రెవిన్యూ డివిజనల్ అధికారి షేక్ ఆయిషా, డిఎస్పి వి. మోహనరావు, జిల్లా రవాణా అధికారి మనోహర్, పంచాయతీ రాజ్ ఇఇ కె.వి. నాయుడు, మైన్స్ అండ్ జియాలజీ సహాయ సంచాలకులు ఎం. శ్రీనివాసరావు, రెవిన్యూ, విజిలెన్స్, పోలీసు, రవాణాశాఖ సిబ్బంది, క్వారీలు మరియు లారీల యజమానుల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం

గొలుగొండ, (విశాఖ సమాచారమ్):- మండల కేంద్రంలోని మండలం పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గజ్జలపు మణికుమారి అధ్యక్షతన తో మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్పిటిసి గిరిబాబు మాట్లాడుతూ అధికారులు తీరు మార్చుకోవాలని, అధికారులలో ఏ పార్టీ వారైనా ఉండొచ్చు కాని సర్పంచులకు కనీస గౌరవం ఇవ్వాల్సిన అవసరం అధికారులకు ఉందన్నారు. అధికారులు కనీస సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వ పథకాలు అమలుపరచే కార్యక్రమాలు సర్పంచులకు తెలియపరచడం లేదని అధికారులు తీరు మార్చుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. ఇప్పటికైనా పంచాయతీలో ప్రభుత్వం నుంచి వచ్చే ఏ కార్యక్రమాలు అయినా ప్రారంభించేటప్పుడు సర్పంచ్లకి అధికారులు తెలియపరచాలని జెడ్పిటిసి గిరిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మేరీ రోజ్, మండల అధికారులు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

విద్య, ఉద్యోగ సమాచారం

ఇంటర్ తర్వాత విద్యార్థులు

చేయడానికి అవకాశం ఉన్న ఉన్నతమైన 113 కోర్సులు ఇవే

028. రోబోటిక్స్
029. టెక్స్టైల్ ఇంజనీరింగ్
030. ఆగ్రికల్చర్ సైన్స్
031. బయోలాజికల్ సైన్స్
032. బయోటెక్నాలజీ
033. కంప్యూటర్ అప్లికేషన్స్
034. కంప్యూటర్ సైన్స్
035. సైబర్ సెక్యూరిటీ
036. ఎర్త్ సైన్స్ / జాగ్రఫీ
037. ఎన్విరాన్మెంటల్ సైన్సెస్
038. ఫిషరీస్
039. ఫోరెన్సిక్స్/హార్టికల్చర్
040. ఫుడ్ టెక్నాలజీ
041. ఫారెస్ట్రీ
042. ఓషియనోగ్రఫీ
043. స్టాటిస్టికల్ సైన్స్
044. వెటర్నరీ సైన్సెస్
045. వైల్డ్ లైఫ్ బయాలజీ
046. జువాలజీ
047. ఆయుర్వేద బీఏఎంఎస్
048. డెంటల్ బీడీఎస్
049. హెూమియోపతి
050. న్యూరోపతి
051. ఫార్మసీ
052. సిద్ధ
053. యునానీ
054. ఆంత్రోపాలజీ
055. ఆర్కియాలజీ
056. ఆర్ట్ రిస్టోరేషన్
057. క్యూరేషన్
058. ఎడ్యుకేషనల్/బిహేవియరల్ స్కూల్ కౌన్సిలర్
059. మాన్యుమెంట్స్ అండ్ స్కల్ప్చర్ రిస్టోరేషన్
060. మ్యూసియాలజీ
061. ఫిజియోథెరపీ
062. రిహ్యాబిలిటేషన్ సైకాలజీ
063. రిహ్యాబిలిటేషన్ థెరపీ
064. సోషల్ వర్క్
065. స్పెషల్ ఎడ్యుకేటర్
066. స్పీచ్ లాంగ్వేజ్ అండ్ హియరింగ్
067. లా
068. అడ్వర్టైజింగ్
069. జర్నలిజం
070. మాస్ కమ్యూనికేషన్
071. పబ్లిక్ రిలేషన్స్
072. ఆర్ట్ డైరెక్షన్
073. కొరియోగ్రఫీ
074. డైరెక్షన్
075. ఫిల్మ్/డ్రామా ప్రొడక్షన్
076. ఫైన్ ఆర్ట్స్
077. పర్ఫార్మింగ్ ఆర్ట్స్
078. వోకల్ అండ్ ఇన్స్ట్రుమెంటల్ మ్యూజిక్
079. యానిమేషన్
080. సినిమాటోగ్రఫీ
081. కమ్యూనికేషన్ డిజైన్
082. డిజైన్
083. గ్రాఫిక్ డిజైనింగ్
084. ఫోటోగ్రఫీ
85. యాక్చురియల్ సైన్సెస్
086. బ్యాంక్ మేనేజ్మెంట్
087. బిజినెస్ అడ్మినిస్ట్రేషన్
088. బిజినెస్ మేనేజ్మెంట్
089. కాస్ట్రు అండ్ వర్క్ అకౌంట్స్
090. చార్టర్డ్ అకౌంటెన్సీ
091. చార్టర్డ్ ఫైనాన్షియల్ అనాలిసిస్
092. ఈవెంట్ మేనేజ్మెంట్
093. హాస్పిటల్ మేనేజ్మెంట్
094. హెూటల్ మేనేజ్మెంట్
095. హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్
096. ఇన్స్యూరెన్స్
097. లాజిస్టిక్స్ అండ్ సప్లై చెయిన్ మేనేజ్మెంట్
098. మేనేజ్మెంట్
099. బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్
100. డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్
101. కార్పొరేట్ ఇంటెలిజెన్స్
102. డిటెక్టీవ్
103. ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషియన్
104. ఫారిన్ లాంగ్వేజెస్
105. హెూమ్ సైన్స్
106. ఇంటీరియర్ డిజైనింగ్
107. లిబరల్ స్టడీస్
108. లైబ్రరీ సైన్సెస్
109. మాంటెస్సరీ టీచింగ్
110. న్యూట్రిషియన్ అండ్ డైటెటిక్స్
111. ఫిజికల్ ఎడ్యుకేషన్
112. స్పోర్ట్స్ అండ్ స్పోర్ట్స్ మేనేజ్మెంట్
113. టూరిజం అండ్ ట్రావెల్.

విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కోసం రూపొందించిన బుక్ లెట్ లో సీ.బీ.ఎస్.ఈ ప్రధానంగా వివరించిన 113 కోర్సులు ఇవి. ఇవే కాకుండా అనేక రంగాల్లో అనేక కోర్సులు ఉన్నాయి.

అయితే విద్యార్థుల అభిరుచికి తగ్గట్టుగా కోర్సులు ఎంచుకుంటే కెరీర్ బాగుంటుంది.

విశాఖ సమాచారమ్
గురువారం 20-3-2025

పార్టీ ఏదైతేనేం.. పని జరగడం ముఖ్యం!

అధికార పార్టీలో ఉంటే చాలు అడ్డగోలు వ్యాపారాలకు లైసెన్స్ వచ్చేసినట్టేనా? ఐదేళ్లు వైసీపీలో ఉండి నానా వీభత్సం చేసిన చేసిన అక్కడి ఊరసవెల్లులు ఇప్పుడు టీడీపీలోకి ఎంటరైపోయి . పార్టీ ఏద్కెతేనేం మనకు మన యాపారం ముఖ్యం అంటున్నారా? పాత, కొత్త టీడీపీ నేతలు కలిసి మెలిసి పంచేసుకుంటున్నారా? ఎక్కడ జరుగుతోందీ దో నంబర్ దందా? ఎవరా రాజకీయ ముసుగు కప్పుకున్న రాబందులు? ఉమ్మడి కర్నూలు జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా, ఇసుక, మద్యం దందాలు యమా జోరుగా నడుస్తున్నాయట. ఆ ప్రభుత్వం, ఈ ప్రభుత్వం అని లేదు. గవర్నమెంట్ ఏద్కెతే ఏంటి..? కావాల్సింది కొట్టు, కాదు కూడదంటే కందువా మార్చు. పార్టీ ఏద్కెతేనేం . మనకు పని జరగడం ముఖ్యం అన్నట్టుగా ఉందట ఇక్కడి వ్యవహారం. అది యాపారం . మనకు పార్టీలు, విలువలతో పనేందని అంటున్నారట అక్రమార్కులు. కొన్ని నియోజకవర్గాల్లో టీడీపీ పాత నాయకులు వెనుకండి నడిపిస్తుంటే . మరికొన్ని చోట్ల ఎన్నికలకు ముందు వైసీపీ నుంచి జంపైన వసువు కందువాలు కప్పుకున్నవారు తమకు అడ్డేలేదన్నట్టుగా నడిపిస్తున్నారట. నరరు ఊరసవెల్లె లీడర్స్ వైసీపీలో ఉన్నప్పుడు కూడా రేషన్ బియ్యం, ఇసుక అక్రమ రవాణా, అడ్డగోలు మద్యం వ్యాపారం చేసిన వాళ్లేనని చెబుతున్నారు. రాష్ట్రంలో అధికారం మారేసరికి వాళు కూడా వెంటనే కందువా మార్చేసి టీడీపీలో చేరిపోయి తమ వ్యాపారానికి అడ్డులేకుండా చూసుకున్నారన్నది లోకల్ టాక్. ఆలూరు నియోజకవర్గం హొళగుంద, హేలహర్వి మండలాలు కర్ణాటక సరిహద్దులో ఉన్నందున రాత్రిచేళ అట్టుంచి రేషన్ బియ్యాన్ని సరిహద్దు దాటిస్తున్నట్టు సమాచారం. గతంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి బిజినెస్ చేసిన నేతలు ఇప్పుడు

టీడీపీలో చేరి యథేచ్ఛగా రేషన్ బియ్యం తరలిస్తున్నట్టు స్థానికంగా చెప్పుకుంటున్నారు . అంతకు ముందు వైసీపీలో ఉన్న హేలహర్వి మండలానికి చెందిన ఇద్దరు ప్రస్తుతం సైకిలెక్కి రేషన్ బియ్యం దందా చేస్తున్నారట. ఇక ఎమ్మిగనూరు పరిధిలో మట్కా విచ్చలవిడిగా నడుస్తోందని, వైసీపీ నుంచి టీడీపీలో చేరిన ఓ ప్రజాప్రతినిధి శివారు కాలనీలో పేకాట, మట్కా శిబిరాల్ని నడిపిస్తున్నారట. దీనిగురించి జనం పబ్లిక్‌గా మాట్లాడుకుంటున్నా పోలీసులకు మాత్రం పట్టుబడకపోవడం ఆశ్చర్యంగా ఉందని లోకల్ టాయిన్. అటు నాగలదిన్నెలో వైసీపీ నుంచి టీడీపీలోకి జంపైన ఇద్దరు స్థానిక నేతలు తుంగభద్ర నది నుంచి జోరుగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారట.

ఆదోని నియోజకవర్గంలో కూడా ఇదే తంతు నడుస్తోందని అంటున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ నేతలు చెలామణి అయిన కొందరు ఇప్పుడు బీజేపీలో చేరి కర్ణాటక మద్యం , ఎర్రమట్టి అక్రమ తవ్వకాల్లో మునిగి తేలుతున్నట్టు సమాచారం. ఆదోనిలో రేషన్ బియ్యం దందాను తాత్కాలికంగా నిలిపివేశారట. మంత్రాలయం వైసీపీలో కీలకంగా ఉండే ఓ స్థానిక నేత ఫుల్లుగా కర్ణాటక మద్యం, రేషన్ బియ్యం వ్యాపారం చేశారని, రాష్ట్రంలో ప్రభుత్వం మారగానే అతను టీడీపీ కండువా కప్పుకుని తన అక్రమ వ్యాపారానికి ఇబ్బంది లేకుండా చూసుకుంటున్నారని ప్రచారం జరుగుతోంది. మరోనేత జగనన్న కాలనీలో భూ కబ్జాలకు తెరలేపినట్టు సమాచారం. డోన్‌లో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు మట్కా, అక్రమ మద్యం నిర్వాహకులకు అండగా ఉన్న నేత టీడీపీ చేరారట. ఇప్పటికీ ఆయన అనుచరుల మట్కా, అక్రమ మద్యం వ్యాపారం నాన్ స్టాప్‌గా నడుస్తోందట. శ్రీశైలం నియోజకవర్గం కొత్తపల్లి మండలంలో రేషన్ బియ్యం అక్రమ రవాణాలో కీలకంగా ఉన్న వైసీపీ నేతలు టీడీపీలో చేరి బ్లైండ్ క్లియర్ చేసుకున్నారట. ఆళ్ళగడ్డలో ఓ నేత ఎన్నికల ముందు వైసీపీ నుండి టీడీపీలో చేరి ప్రస్తుతం అక్రమ రేషన్ బియ్యం వ్యాపారంలో కీలకంగా మారినట్టు సమాచారం. సిరువెళ్లలో వైసీపీ నుండి టీడీపీ లో చేరిన నేత ఎర్ర మట్టి, ఇసుక అక్రమ తవ్వకాల్లో కీలకంగా ఉన్నారట. ఈ మధ్యనే ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి వెళ్ళదంతో వార్నింగ్ ఇచ్చినట్టు చెప్పుకుంటున్నారు. ఓవైపు అక్రమ మద్యం, రేషన్ బియ్యం, అక్రమ ఇసుక తవ్వకాలు సహించేది లేదని స్వయంగా సీఎం చంద్రబాబు తరచూ హెచ్చరిస్తుంటే మరోవైపు పార్టీ మారి వచ్చిన నాయకులు పాత టీడీపీ నేతలు కూడబలుక్కుని మరీ ఊరిపీడన పడుతున్నారని ముఖ్యంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఘాటుగానే మాట్లాడుకుంటున్నారు . ఇప్పటికైనా పార్టీ అధిష్ఠానం జోక్యం చేసుకుని ఈ దందాలకు చెక్ పెడుతుందో లేదో చూడాలి మరి.

-సుగుణ శేఖర్‌రెడ్డి గుమ్మళ్ళ

రిజర్వేషన్ల పెంపు చరిత్రాత్మకం

చరిత్రలో సాహో మహారాజ్, తమిళనాట జస్టిస్ ఎర్రా... స్వాతంత్ర్య అనంతరం బి.ఆర్ అంబేద్కర్, ఆ పై బీపీ మండల్.... ఇప్పుడు రేవంత్ రెడ్డి.. రిజర్వేషన్లు ప్రస్తావన వచ్చినప్పుడు స్మరించకతప్పని పేర్లు...

మేమెంతో... మాకంత అంటూ వెనుకబడిన వర్గాలు దశాబ్దాలుగా రిజర్వేషన్లలో తమ వాటా కోసం పోరాటాలు చేస్తున్నా పెద్దగా ఫలితం కనిపించలేదు. తెలంగాణలో 2023, డిసెంబరులో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత బీసీల దశాబ్దాల కల నెరవేరేయుకు అడుగులు పడ్డాయి. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో కుల గణన చేపడతామని ఇచ్చిన హామీని రేవంత్ రెడ్డి నెరవేర్చారు. కుల గణనను పకడ్చుదిగా చేపట్టడంతో పాటు ఆ లెక్కలు.. డెడికేటెడ్ కమిషన్ నియామకంతో బీసీల రిజర్వేషన్ల పెంపునకు బాటలు వర్రాయి. బీసీలకు విద్యా సంస్థల్లో ప్రవేశాలు, నియామకాలు, గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర శాసనసభ, శాసనసమండలి తీర్మానాలను ఆమోదించాయి. ఇది బీసీల రిజర్వేషన్ల పెంపు చరిత్రలో అరుదైన ఘట్టం... యావత్ భారతదేశంలో ఒక్క తమిళనాడు మినహా మరెక్కడా బీసీలకు సరైన రిజర్వేషన్లు లేవు.. ఇప్పుడు రేవంత్ రెడ్డి ఆ వర్గాలకు పెద్దన్నగా నిలవడంతో 42 శాతం రిజర్వేషన్ల కల నెరవేరబోతోంది. మరోనైపు ఎస్సీల్లోనూ తామ నిర్వర్గీకరిణి గురయ్యామని, తమ కులాల వర్గీకరణ చేపట్టాలని ఉద్యమాలు దశాబ్దాలుగా సాగుతున్నాయి. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ అంశంపై ఏకసభ్య కమిషన్ నియమించడంతో పాటు వర్గీకరణ కేసు రాజ్యాంగ ధర్మాసనం ఎదుటకు వచ్చినప్పుడు మంత్రి దామోదర రాజనర్సింహ, ఎస్సీ ఎమ్మెల్యేలను ఢిల్లీకి పంపి న్యాయపరమైన చిక్కులు తొలగించడంలో ఎంతగానో కృషి చేశారు. ఎస్సీ ఉప వర్గీకరణ బిల్లును శాసనసభ, శాసనమండలి ఆమోదించాయి. ఏకకాలంలో బీసీ, ఎస్సీల దశబ్దాల కలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చారు. దీంతో తెలంగాణవ్యాప్తంగా రేవంత్ రెడ్డి తమ వర్గాల పెద్దన్నగా, తమ కుటుంబాల పెద్ద బిడ్డగా వర్ణిస్తూ బీసీ, ఎస్సీ వర్గాల ప్రజలు సంబురాలు జరుపుకొన్నారు.

బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు, ఎస్సీ ఉప వర్గీకరణ బిల్లుల ఆమోదంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో చాకచక్యంగా వ్యవహరించారు. భిన్న ధ్రువాలుగా ఉన్న రాజకీయ పార్టీలను ఏకతాటిపై నిలిపారు. శాసనసభ, శాసనసభలో గంటలకొద్ది చర్చ సాగింది. అధికార, ప్రతిపక్ష సభ్యులు తమ సూచనలు, సలహాలను ఇచ్చేందుకు అవకాశం ఇచ్చారు. గత పదేళ్లలో ఇంత లోతైన చర్చ మరే బిల్లులపైనా సాగలేదు. అన్ని పక్షాలను ఏకం చేయడంతో ఈ బిల్లుల ఆమోదానికి అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళతానని చెప్పడం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజనీతిజ్ఞునిగా నిలివారు. బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ ఉప వర్గీకరణ బిల్లులపై కేంద్రం ఆమోదముద్ర వేయక తప్పని పరిస్థితి నెలకొంది. ఈ రిజర్వేషన్లు అమలైతే అఖిలప మండల్‌గా రేవంత్ రెడ్డి చరిత్ర పుటల్లో నిలిచిపోతారని బీసీ నేతల టవాచ.

చరిత్రలో ఈ రోజు (మార్చి 20)

జననాలు:

1915: చిర్రాపూరి లక్ష్మీనరసయ్య, తెలంగాణా పోరాటయోధుడు, కమ్యూనిస్టు నాయకుడు,

1928: జస్టిస్ అద్దూరి సీతారారెడ్డి, హైకోర్టు మాజీ న్యాయమూర్తి

1954: దాట్ల దేవదానం రాజు, కథకుడు, ఉత్తమ ఉపాధ్యాయుడు, ఆదర్శ-అభ్యుదయవాది.

1966: అల్కా యాగ్నిక్, భారత గాయకురాలు

1980: అనూప్ రూబెన్స్, సంగీత దర్శకుడు.

1986: రిచా గంగోపాధ్యాయ, మోడల్, సినీ నటి .

1987: హరిచరణ్, గాయకుడు.

మరణాలు:

1351: ముహమ్మద్ బిన్ తుగ్లక్, ఢిల్లీ సుల్తాను

1726: సర్ ఐజాక్ న్యూటన్, శాస్త్రవేత్త.

1855: జె.ఏస్పిడిన్, మొట్టమొదట సిమెంట్ ఉత్పాదకుడు. పోర్ట్‌లాండ్ సిమెంట్ పేటెంట్ హక్కులు పొందినవాడు.

1891: బహుజనపల్లి సీతారామాచార్యులు, తెలుగు రచయిత.

1978: నల్ల రామమూర్తి, రంగస్థల నటుడు, చలనచిత్ర నటుడు

2008: శోభన్ బాబు, తెలుగు సినీ నటుడు

2010: గిరిజాప్రసాద్ కొయిరాలా, నేపాల్ మాజీ ప్రధానమంత్రి.

2017: గద్దం గంగారెడ్డి రాజకీయ నాయకుడు, మాజీ లోక్‌సభ సభ్యుడు

పంచాంగం

గురువారం 20-3-2025
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాణాయణం, శిశిరరుతువు
ఫాల్గుణ మాసం

తిథి	: బ. షష్ఠి రా. 2.46
నక్షత్రం	: అనూరాధ రా. 11.32
వర్జ్యం	: తె. 5.39 ల 7.00

మీ కలాన్ని సంధించండి

కథలు, కవితలు, సాహిత్య, రాజకీయ విశ్లేషణలు, వ్యాసాలు, ప్రత్యేక కథనాలు, సందర్భోచిత కథనాలు... ఇలా ఏదైనా సరే.. రాసే ఆసక్తి ఉన్న వారు పంపవచ్చు. మీకు 'విశాఖ సమాచారమ్' దినపత్రిక చక్కటి వేదికగా నిలుస్తుంది. బాగున్న రచనలను మీ పేరు , ఫోటోతో సహా ప్రచురిస్తాము.

మీ రచనలు పంపించవలసిన ఈమెయిల్ అడ్రస్
vspnews4@gmail.com
వాట్సాప్ నంబర్ : 9100986585.



నేడు ప్రపంచ పిచ్చుకల దినోత్సవం

"ఊర పిచ్చుకలను కాపాడుదాం"

ఊర పిచ్చుకలు
కిచకిచ శబ్దాలతో
నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ
రివ్వున ఇంట్లోకి దూసుకొచ్చేవి...
ఇల్లంతా తిరుగుతూ
దూలాల సందుల్లో
వాసాల ఇరుకులో
దాగుడు మూతలాడేవి!!...

చిన్ని రెక్కలతో స్వేచ్ఛగా...
నట్టింట తిరిగాడే చిన్నపిట్టల్లాగా
అందరికీ నేస్తమై
అత్మీయతకు ఓ కొత్తరూపమై నిలిచేవి..
నిత్యం ఉరుకులు పరుగులు పెడుతూ
ఆహ్లాదాన్ని పంచేవి!!...

ఇంట్లోకనిపించే ధాన్యపు గింజల్ని
వాడియైన ముక్కుతో పొడుస్తూ
ముక్కలను చేసి తినేవి!!...
ఇల్లంతా కలియతిరిగి కలివిడితనంతో
అందరినీ ఆకట్టుకునేవి!!...
ఊరంతా చక్కర్లు కొడుతూ జనంచుట్టూ తిరిగేవి!!...
కళ్ళముందు కంటిపాపల్లా కదులుతూ ఉండేవి!!...

కిలకిలమను శబ్దాలనేర్పుతో
అల్లిబిల్లిగా తిరిగే అల్లరిపిచ్చుకలు
మనుషుల మనసుకు దగ్గరవుతూ ఉండేవి!!...
ప్రకృతితో మమేకమై పలకరిస్తున్నట్లుండేవి!!...

అద్దం కనిపిస్తే చాలు
వాడియైన ముక్కుతో
ముద్దాడుతూ ముచ్చటగా
ముక్కుతో పొడుస్తుండేవి!!...
ప్రతిబింబాన్ని చూసి సంబరపడేవి!!...
అదృతంగా గూడును నిర్మించుకునేవి..
అందమైన అల్లికతో...
ఓ కళాత్మకరూపంగా మలచుకునేవి!!..

ఇప్పుడు మనమే ఓ భయంకరమైన
విష కాలుష్యాన్ని అస్త్రంగా
వాటిపై సంధిస్తున్నాం!!...
రసాయనాల వాడకంతో
మనమే వాటిని చంపేస్తున్నాం!!
ఊర పిచ్చుకలు అంతరించిపోవడానికి
మనమే కారణభూతమవుతున్నాం!!

అనాదినుండి వీడని అనుబంధమై
ఇంట్లోనే నివాసం చేసుకున్నాయి...
అందరి విశ్వాసాన్ని చూరగొన్నాయి...
కానీ...అమాంతం మనమే వాటిని
నిర్దాక్షిణ్యంగా మింగేస్తున్నాం!!
సెల్ టవర్ రేడియేషన్ కి గురిచేసి...
పిచ్చుకల ఉనికే లేకుండా
%%%అంతరించిపోయేలా చేస్తూ
ప్రకృతి వినాశకరిగా మారుతున్నాము!!...
అందుకే సకల జీవరాశుల్ని ప్రేమించండి!!
వాటిని మనతో బాటు
ఈ విశ్వంలో బ్రతకనివ్వండి!!...

అంబటి నారాయణ
నిర్మల్,
9849326801

ప్రపంచంలోనే అతి పెద్ద గూళ్లు .. అద్భుతం!

చెట్లు తక్కువగా ఉన్న శుష్క కలహరి ఎడారిలో, సామాజిక నేత పక్షులు విద్యుత్ స్తంభాలపై పెద్ద పెద్ద గూళ్ళను నిర్మించుకుంటూ చూపరులను ఆశ్చర్యపరుస్తుంటాయి! అద్భుతంగా నిర్మించుకునే గూళ్ళలో వంద కంటే ఎక్కువ పక్షులు నివసిస్తాయి. అవి కలిసిమెలిసి జీవిస్తాయి. కాలక్రమేణా వాటి సంఖ్య విస్తరించి "ఆకాశంలో నగరాలు" సృష్టిస్తాయి.

కొమ్మలు, గడ్డి, పత్తితో నిర్మించుకునే ఈ గూళ్ళు వీవర్ బర్డ్సుకి ఆశ్రయాన్నిస్తాయి. అంతే కాకుండా ఈ సహజమైన గూళ్ళు మరెన్నో ఇతర జాతుల పక్షులకూ నిలయంగా మారుతుంటాయి. వీవర్ బర్డ్స్ ఆ పక్షులను ఏ రకంగానూ అడ్డుకోవు.

సాధారణంగా వీవర్ బర్డ్స్ ఆఫ్రికన్ అడవులలో గూళ్ళను సృష్టించుకుంటాయి. అవి చూడటానికి బలేగా ఉంటాయి. 10 నుండి 20 పక్షులు ఓ గుంపుగా నివసిస్తాయి. గూళ్ళను కొమ్మలు, ఆకులు, ముళ్ళతో తయారు చేసుకుంటాయి. వీటి ముక్కులు పొట్టివి. పైగా మందంగా ఉంటాయి. ఆహారం కోసం, మేత కోసం ఈ మందపాటి ముక్కులు ఎంతగానో ఉపయోగపడతాయి.

ఈ వీవర్ బర్డ్సులోనే కొన్ని రకాలు ఇరుకైన ప్రవేశం ద్వారాలతో ఫ్లాస్క్ ఆకారంలో గూళ్ళను నిర్మిస్తాయి. జాతులను బట్టి వీటి గూళ్ళ నిర్మాణ పద్ధతులు మారుతుంటాయి. పైగా ఈ గూళ్ళలో ప్రత్యేకంగా గదులు ఉంటాయి. ఆడపక్షులను ఆకర్షించడానికి మెగా పక్షులు గూళ్ళను నిర్మిస్తుంటాయి. గూళ్ళు నిర్మించుకునేటప్పుడు, ముళ్ళు వేయడానికి అవి ముక్కును వినియోగించే తీరు చూడాల్సిందే. ఒకసారి ఓ గూడు నిర్మాణానికి పూనుకుంటే ఆ పనిని అయిదారు గంటల్లో పూర్తి చేసేస్తాయి. సంతానోత్పత్తికి, రక్షణకూ ఈ గూళ్ళను ఏర్పరచుకుంటాయి. ఇవి గింజలను, కీటకాలను ఆహారంగా తింటాయి. మగ పక్షులు బహు ఆడపక్షులతో జీతం కట్టగలవు. సంతానోత్పత్తి సమయంలో ఈ పక్షులు పెద్దగా అరుస్తాయి. వీటి సంతతిని ఆఫ్రికాలో ఎక్కువగా చూడవచ్చు. వీటి ఆయువు కాలం పది నుంచి పదిహేనేళ్ళు.

– యామిజాల జగదీశ్



కుందనపు బొమ్మ

అందాల కుందనపు బొమ్మ
ఏ దేవతల్లైనా ఇంతా అందం దక్కి ఉంటుందా అని
దెబుగుందమ్మ
భూ లోకంలో పుట్టి సరిపోయింది గానీ
ఇంద్ర లోకంలో పుట్టి ఉంటే ఆ దేవుళ్ళే
మీ కోసం శివ ధనుస్సును విరిచేయ్యేళ్ళు,
యుద్ధాలు చేసేయ్యేళ్ళు
అందాల పోటీలో చందమామ సాటిరాక
మీకు పోటి ఇవ్వలేక ఓడిపోతుంది కదా!
లిసమద్రపు అలలు మిమ్మల్ని చూసిన ప్రతిసారి
తమ ఇష్టాన్ని చెప్పడానికి నీ పాదాల చెంత
చేరకుండా ఉండగలవా !
స్వచ్ఛమైన మీ చిరునవ్వును నవ్వితే
మా చిన్న మనస్సు చిన్నబోయకుండా ఉండగలదా!
పాలరాతి పైన మీ అపూర్వమైన అందాన్ని చెక్కితే
ఆ రాతిబండ కూడా మీ అందాన్ని చూసి
మురిసిపోకుండి కదా!
కంఠమున గరళాన్ని దాచే ఆ శివుడే
మీరు ఓ కంటపడితే దాని పూజలు చేయకుండా ఉండగలడా!
కోహినూర్ డైమండ్ దొంగిలించడం సాధ్యం
కావచ్చు కానీ
ఆ డైమండ్ అంత అందమైన మీ మనస్సును
దొంగిలించడం సాధ్యం కాదు కదా!
రామచిలుక మిమ్మల్ని చూసినప్పుడు
తన తియ్యని గొంతులో పాట పాడకుండా ఉండగలదా!
అందరికి తెలిసింది ఏదు వింతలు అయితే
మాకు తారసపడిన ఎనిమిదో వింత మీరే కదా!

రచయిత, –
ఎ.శివ నారాయణ
ఎం.ఏ, ఆంధ్రా యూనివర్సిటీ,
7989965471

ధీరనారి సునీత



నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్ ఒక అసాధారణ మహిళ. అవధులు లేని స్వప్నాలను సాకారం చేసుకోవాలని తపించే మహిళలందరికీ ఆమె జీవితం స్ఫూర్తిదాయకం అంటూ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ అన్న మాటలు అక్షర సత్యాలు. గుజరాత్‌కు చెందిన దీపక్ పాండ్యా, స్లొవేకియా దేశానికి చెందిన బోనీ పాండ్యాల ముద్దుల పట్టిగా ఆమె అమెరికాలోని ఓహయో రాష్ట్రంలో 1965, సెప్టెంబరు 19న జన్మించారు. మగగ్గరు పిల్లల్లో ఆమె అందరికన్నా చిన్న. ఆమె అన్న జయ్ థామస్, అక్క దీనా అనా. చిన్ననాటి నుంచి సునీత ధైర్య సాహసాలకు పెట్టింది పేరు. నువ్వు ఈ పని చేయలేవు అని అనిపించుకోవడం చిన్ననాటి నుంచీ ఆమెకు నచ్చేది కాదు అని సునీత తండ్రి డాక్టర్ దీపక్ పాండ్యా ఒక సందర్భంలో అన్నారు. ధైర్యసాహసాలు సునీత వ్యక్తిత్వంలోని ఒక పార్శ్వమైతే భూతదయ ఆమెలోని మరోకోణం. అందుకే చిన్నారి సునీత పశువైద్యురాలు కావాలని కలలు కన్నారు. అందుకు కారణం తల్లి బోనీలోని జంతుకారుణ్యమే. సునీతకు ఐదేళ్ల వయసుండగా లానీ అనే పెంపుడు కుక్కను బోనీ ఇంటికి తెచ్చారు. దానితో సునీతకు అంతులేని అనుబంధం ఏర్పడింది. ఆ అనుబంధమే ఆమెలో పశు వైద్యురాలు కావాలన్న ఆకాంక్షకు బీజం చేసింది. కానీ విధి మరోలా తలచింది.

అనుకోని మలుపు

అంతరిక్ష జగతిలోకి సునీత ప్రవేశం అనుకోకుండా జరిగింది. అన్న జయ్ అమెరికన్ నేవల్ అకాడమీలో ప్రవేశం పొందాక బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన అయన చెల్లెలు కూడా అదే అకాడమీలో చదువుకోవాలని కోరుకున్నారు. అన్న జయ్ అడుగుజాడల్లో నడుస్తూ ఆమె కూడా నేవల్ అకాడమీలో ప్రవేశం పొందారు. ఆమె జీవితం అక్కడే పెను మలుపు తిరిగింది. అక్కడ ఆమె సన్నిహిత మిత్రురాల్లో మైకేల్ జే విలియమ్స్ ఒకరు. ప్రతిభ, పరిశ్రమించే గుణం కలగలిసిన సునీత చేపట్టిన ప్రతి పనిలోనూ రాణించారు. నేవల్ అకాడమీలో జరిగిన ప్రతి పోటీలో ఆమె పాల్గొనేవారు. మొదట్లో ఆమెకు ఈత అంటే ప్రాణం. కాలక్రమంలో ఆమె ధ్యాస హెలికాప్టర్ నడపడం వైపు మళ్లింది. ఈతలో అసాధారణ ప్రజ్ఞ కనబరిచిన ఆమె హెలికాప్టర్ నడపడంలోనూ సాటిలేని మేటి అయ్యారు. మేరీల్యాండ్‌లోని అనాపోలిస్‌లో అమెరికా నేవల్ అకాడమీ నుంచి 1987లో భౌతిక శాస్త్రంలో పట్ట పొందాక సునీత అమెరికా సైన్యంలో చేరారు. 1993లో ఆమె అమెరికా నేవల్ టెస్ట్ పైలట్ స్కూలులో ప్రవేశం పొందారు. సైనిక హెలికాప్టర్‌లు అవలీలగా నడిపి అందరి మెప్పు పొందారు.

వివాహం

అమెరికా నేవల్ అకాడమీలో తోటి విద్యార్థి, వృత్తి రీత్యా నౌకాదళ అధికారి అయిన మైకేల్ జే విలియమ్స్‌ను 1989లో ఆమె వివాహం చేసుకున్నారు. అమెరికాలోని వుడ్స్‌హెవెన్‌లో సెయింట్ జోసెఫ్ చర్చి వారి వివాహ వేదికగా నిలిచింది. భారత్, స్లొవేనియా దేశాల నుంచి ఎందరో బంధుమిత్రులు వారి వివాహానికి హాజరయ్యారు. హెలికాప్టర్ పైలట్‌గానూ పనిచేసిన మైకేల్ జె విలియమ్స్ అమెరికాలో తదనంతరం శాంతి భద్రతలు కాపాడే ఫెడరల్ మార్షల్‌గా ఉపాధి పొందారు.

అంతరిక్షంలోకి

అమెరికా నేవల్ అకాడమీలో చదివే రోజుల్లోనే సునీతకు వ్యోమగామి కావాలన్న ఆకాంక్ష ప్రబలింది. దానికి కారణం ఈ అకాడమీకి చెందిన ఎందరో పూర్వ విద్యార్థులు నాసా వ్యోమగాములుగా ఎంపిక కావడమే. అకాడమీ పూర్వ విద్యార్థులుగా పలువురు వ్యోమగాములు తరచూ నేవల్ అకాడమీకి వచ్చి ప్రసంగాలు చేసేవారు. ఆ ప్రసంగాలే ఆమెను అంతరిక్షంవైపు ఆకర్షించాయి. నాసాలో వ్యోమగామిగా పనిచేసేందుకు ఆమె తొలిసారి సమర్పించిన దరఖాస్తు తిరస్కారానికి గురైంది. అయినా ఆమె ధైర్యం వీడలేదు. వ్యోమగామి అయ్యేందుకు అవసరమైన విద్యార్హతలు సాధించే లక్ష్యంతో 1995లో మెల్‌బోర్న్‌లోని ఫ్లోరిడా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి ఇంజనీరింగ్ మేనేజ్‌మెంట్‌లో ఎమ్ఎస్ పూర్తి చేశారు. 1998లో వ్యోమగామిగా తర్ఫీదు పొందారు.

ఫిషరీష్ ఆర్గనైజేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా అర్జిల్లి దాసు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫిషరీస్ అర్బనైజేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా అర్జిల్లి దాసు (54) ఎన్నికయ్యారు. మంగళ,బుధవారం తమిళనాడు రాష్ట్రం కన్యాకుమారిలో జరిగిన జాతీయ మత్స్యకార సంఘాల సమాజ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

దేశ వ్యాప్తంగా 9 కాస్ట్రా రాష్ట్రాలు,4 కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన 15 మంది మత్స్యకార ప్రతినిధులు ఎన్నికయ్యారని దాసు చెప్పారు.

విశాఖ జిల్లా గంగవరం మత్స్యకార గ్రామానికి చెందిన అర్జిల్లి దాసు జాతీయ మత్స్యకారుల వేదిక ప్రధాన కార్యదర్శి గా, ఈస్ట్ కోస్ట్ ఫిష్ వర్కర్స్ యూనియన్ కన్వీనర్ గా, రాష్ట్ర మత్స్యకార సముదాయ సంఘాల నెట్ వర్క్(ఫిష్ కాస్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా, ఫిషర్ ఫోక్ ఫౌండేషన్ డైరెక్టర్ గా, జిల్లా మత్స్యకారుల యువజన సేవా సంఘం కార్యదర్శిగా , కేంద్ర ప్రభుత్వ సంస్థ అయినా నెట్ ఫిష్ ఎంపెలాలో సభ్యులుగా వ్యవహరిస్తున్నారు.

బంగ్లాదేశ్, నేపాల్, పాకిస్థాన్, ఇటలీ, శ్రీలంక, మలేషియా, హాంకాంగ్, స్విజర్లాండ్, థాయిలాండ్, ఫ్రాన్స్, అభిదాబి (దుబాయి) లలో జరిగిన అంతర్జాతీయ మత్స్యకార సదస్సులలో 25 సార్లు విదేశాలలో ప్రసంగించారు.

గత 35 సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నుండి 18 ప్రభుత్వ నామినేటెడ్ పదవులు పొందారు.

కేంద్ర, రాష్ట్ర, ఇతర ప్రముఖ సంస్థల నుండి 14 జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్నారు.

అంతర్జాతీయ స్థాయిలో జరిగిన 52 సమావేశాలకు, జాతీయ స్థాయిలోను, 298 సమావేశాలకు హాజరయ్యి చిన్నతరహా మత్స్యకారుల సమస్యలపై ప్రసంగించారు.

అర్జిల్లి దాసు వివిధ పత్రికల్లో జర్నులిస్టుగా కూడా పని చేశారు.

ఇంటికే భద్రాద్రి సీతారాముల కల్యాణ తలంబ్రాలు

హైదరాబాద్, (విశాఖ సమాచారమ్):- శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రుల కల్యాణ తలంబ్రాలను కోరుకున్న భక్తుల ఇళ్లకు చేర్చాలని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. ఎప్పటిలాగానే ఈ సారి కూడా తెలంగాణ దేవాదాయ శాఖ సహకారంతో రాములోరి కల్యాణ తలంబ్రాలను హైరూ డెలివరీ చేసే పవిత్ర కార్యానికి సంస్థ శ్రీకారం చుట్టింది.

తలంబ్రాలు కావాల్సిన భక్తులు టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కేంద్రాలతో పాటు సంస్థ వెబ్‌సైట్ tgsrtclogistics.co.in లో రూ.151 చెల్లించి.. వివరాలను నమోదు చేసుకోవాలి. శ్రీ సీతారామచంద్రుల కల్యాణోత్సవం అనంతరం ఈ తలంబ్రాలను భక్తులకు సంస్థ హైరూ డెలివరీ చేస్తుంది.

హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో భద్రాద్రి శ్రీ సీతారాముల కల్యాణ తలంబ్రాల బుకింగ్ పోస్టర్‌ను టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ ఆవిష్కరించి.. తలంబ్రాల బుకింగ్‌ను ప్రారంభించారు.

భద్రాద్రిలో ఏప్రిల్ 6న అంగరంగ వైభవంగా జరిగే శ్రీరామనవమి వేడుకలకు వెళ్లలేని భక్తులు ఈ సేవల్ని వినియోగించుకోవాలని టీజీఎస్ఆర్టీసీ కోరుతోందని సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. రాష్ట్రంలోని అన్ని లాజిస్టిక్స్ కౌంటర్లతో పాటు ఆన్‌లైన్ ద్వారా కూడా తలంబ్రాలను బుక్ చేసుకోవచ్చని చెప్పారు. సంస్థ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు కూడా భక్తుల వద్ద నేరుగా ఆర్డర్లను స్వీకరిస్తారని తెలిపారు. తలంబ్రాల సేవను పొందాలనుకునే భక్తులు టీజీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ ఫోన్ నంబర్లైన 040-69440069, 040-69440000లను సంప్రదించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సంస్థ సీఎంవో డాక్టర్ వి.రవిందర్, ఈడీ మునిశేఖర్, సీటీఎం(కమర్షియల్) శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

(1) టెండరు ప్రకటన నెం. VSKP-ELECTG-24-25-WC-32, తేదీ: 10.03.2025
పని పేరు: అసెంబ్లీ డివిజన్‌లో ఇంజనీరింగ్/MYD/వాల్తేరు వారి పరిధిలో సెంపలోజలం వద్ద ప్రతిపాదించిన చిన్న స్లూజ్ ఫారం-2 వైపున చంద్రశాఖపురం గ్రామంలకు 3 మీటర్ల వెడల్పు పుల్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణము సంబంధించి ఎలక్ట్రిఫికేషన్ పనులు.
టెండరు విలువలు ₹ 76,78,288.84, జిసి సెక్యూరిటీ ₹ 1,53,600/-.

(2) టెండరు ప్రకటన నెం. VSKP-ELECTG-24-25-WC-28, తేదీ: 11.03.2025
పని పేరు: వాల్తేరు డివిజన్‌లో విజాగపట్నంలోని కోస్ట్ బస్ సెంటర్ (NCC), డీజిల్ లోకో షెడ్ & ఎలక్ట్రిక్ లోకో షెడ్ వద్ద పిట్ లైను, సిక్ లైను, క్యాలిబ్రేషన్ షెడ్ వద్దకు పిట్ లైన్ సరఫరా చేయుటకు మెయింటెనెన్స్ పనులు-సాధారణమైనవి అప్ గ్రేడేషన్ చేయుటలతోపాటు ఇబ్బందులేమీ లేకుండా మరుగుపరచుట.
టెండరు విలువలు ₹ 2,45,92,936.98, జిసి సెక్యూరిటీ: ₹ 2,72,900/-.

(3) టెండరు ప్రకటన నెం. VSKP-ELECTG-24-25-WC-29, తేదీ: 11.03.2025
పని పేరు: వాల్తేరు డివిజన్‌లో KK-I, KK-II, RV & KR సెక్షన్స్ పరిధి -లో డెమ్లైన్ రైల్వే నెట్‌వర్క్ (1563 RKM) పైన సుదూర తీయ త్రిమ కొమ్యునికేషన్ అవాయిడెన్స్ సిస్టం (TCAS) ఏర్పాటు చేయుట.
టెండరు విలువలు ₹ 1,21,71,095.10, జిసి సెక్యూరిటీ: ₹ 2,10,900/-.
పని పూర్తి చేయు కాలం: 240 రోజులు (అన్ని టెండర్లకు).
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 01.04.20250 1330 గంటలు (మ.గం. 1 కొరకు) మరియు 04.04.20250 1330 గంటలు (మ.గం. 2 కి 3 కొరకు)
ఈ టెండరుకు మూడ్నెలలో అర్హత గల అనుభవించిన మరియు ఎక్కువ లాభ్ మామ్యుడిలో ఆఫర్ అందించతో తిరస్కరిస్తారు.
పై ఇ-టెండర్లు యొక్క ఇ-టెండరు డాక్యుమెంట్లు/తోపాటు పూర్తి వివరములు లభించు వెబ్సైట్ http://www.treps.gov.in.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (D)
PR-1105/P/24-25 వాల్తేరు

ఫైనాన్స్ స్టాండింగ్ కమిటీలో ఎంపీ సి.ఎం రమేష్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- ఢిల్లీలో పార్లమెంటు భవనం లో ఫైనాన్స్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ బాత్రూహరి మహాతబ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఫైనాన్స్ కమిటీ మెంబెర్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీ.ఎం రమేష్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో వియత్నం దేశ ముఖ్య ప్రతినిధులతో కలిసి పలు అంశాల మీద కమిటీ సభ్యులతో సుదీర్ఘంగా చర్చించారు.

అల్లూరి జిల్లాకు రెండో నర్సింగ్ స్కూల్ మంజూరు

అల్లూరి జిల్లా, (విశాఖ సమాచారమ్):- అతి తక్కువ సంఖ్యలో నర్సింగ్ విద్యా సంస్థలు ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లాలో నర్సుల అవసరాలను తీర్చడానికి రెండవ నర్సింగ్ పాఠశాలను ప్రభుత్వం మంజూరు చేసింది. జిల్లాలోని అద్దతీగలలో జీఎస్ఎం (జనరల్ నర్సింగ్ మిడ్‌వైఫరీ) కోర్సు కోసం సంవత్సరానికి 60 మంది విద్యార్థులతో అనూప్ స్కూల్ ఆఫ్ నర్సింగ్‌ను స్థాపించే ప్రతిపాదనకు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదముద్ర వేశారు. మొత్తం 9,54,000 జనాభా ఉన్న ఈ జిల్లాలో ఇప్పటివరకు ఒకే ఒక నర్సింగ్ శిక్షణ సంస్థ ఉంది. ఈ రెండవ నర్సింగ్ శిక్షణా సంస్థను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన సెప్టెంబర్, 2022లో అందగా, నర్సింగ్ విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి రంపచోడవరంలోని ఏరియా ఆసుపత్రిని ఈ సంస్థకు క్లినికల్ అనుసంధానిస్తూ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాలు జారీ చేశారు. గిరిజన ప్రాంతం కావడంతో, ఇక్కడ అటువంటి సంస్థల ఏర్పాటును ప్రోత్సహించడానికి ప్రతిపాదకులకు స్వంతంగా 100 పడకలతో కూడిన పేరెంట్ హాస్పిటల్ ఉండాలనే నిబంధన నుండి మినహాయింపు ఇస్తున్నట్లు మంత్రి తన ఆదేశాలలో పేర్కొన్నారు.

సాయి నగర్‌లో నిలిచిపోయిన నీటి సరఫరా

- ఖాలీ బిందెలతో మహిళలు నిరసన..
- పట్టించుకోని అధికారులు ఇబ్బందులు పడుతున్న ప్రజలు.
- సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించిన మహిళలు..

చింతపల్లి, (విశాఖ సమాచారమ్):- చింతపల్లిలో గల సాయి నగర్ గ్రామం లో మంచినీటి కొరత తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు, మహిళలు ఖాళీ బిందెలతో నిరసన కార్యక్రమం చేపట్టారు.

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ర్యాలీ కార్యక్రమం లో సాయి నగర్ కు నీటి సరఫరా చేయాలంటూ, మహిళలు ఖాళీ బిందెలతో సాయి నగర్ నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు నిర్వహించారు. ఇందులో దాహం తీర్చండి మహాప్రభో అంటూ మహిళలు వేడుకొన్నారు ..

ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయ కులు బోనంగి చిన్నయ్య పదాల్ మాట్లాడారు.

వేసవికాలం ప్రారంభం నాటినుండి సాయి నగర్ గ్రామంలో మంచినీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు.. మంచినీటి సమస్యపై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపిం చారు. నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పుడు మాత్రం తాత్కాలిక చర్యలుగా తీసుకుంటున్నారని, శాశ్వత పరిష్కారం మాత్రం చూప టం లేదని ఆయన అన్నారు. ప్రతి సంచ త్సరం ఈ విధంగానే పరిస్థితి కొనసాగు తుందని ఆయన అన్నారు. అధికారులు మాత్రం తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామని ప్రకటనలు చేస్తున్న ప్పటికీ అవి సాయి నగర్ ప్రజలకు ఏ మాత్రం ఉపయోగపడటం లేదని ఆయన అన్నారు. గత కొద్ది రోజులుగా కుళాయిల ద్వారా సాయి నగర్ వాసులకు నీటి సరఫరా రావడంలేదని తెలియజేసినప్పటికీ స్పందన కరువైందని ఆయన అన్నారు.

ఆక్రమ కనెక్షన్ ను తొలగించాలని అధికారులు, ఆర్‌బ్యూఎస్, గ్రామ పంచాయతీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ వాటిపై దృష్టి సారించడం లేదని అన్నారు.

ఈ ప్రాంత ప్రజల సమస్యల తో పాటు సాయి నగర్ కాలనీ లో ఏర్పడిన మంచినీటి సమస్యపై తక్షణమే స్పందించి మంచినీటిని సరఫరా చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే త్రాగునీరు సరఫరా చేసేంతవరకు ఇక్కడే వుండి వంటావార్పు కార్యక్రమం చేపడతామని వారు అన్నారు.. దీనిపై స్పందించిన స్థానిక ఎంపీడీవో శ్రీనివాసరావు, ఆర్‌బ్యూఎస్ ఏ ఈ సర్దలత మాట్లాడుతూ నీరు సమస్యను నివారించేం దుకు, ప్రస్తుతం ట్యాంకుల ద్వారా త్రాగునీరును సరఫరా చేస్తామని వారు అన్నారు. అలాగే నీటి సమస్యను రాకుండా, శాశ్వత పరిష్కారము నకు చర్యలు తీసుకుంటామని ప్రజలకు వారు హామీ ఇచ్చారు.. అలాగే ఆక్రమ కనెక్షన్లపై కూడా దృష్టి సారించి వాటిని తొలగించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సాయినగర్ వాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా ఒంటిమిట్ట పుణ్యక్షేత్రం

మంత్రి దుర్గేష్

అమరావతి, (విశాఖ సమాచారమ్):- రాష్ట్రంలో ప్రముఖ దేవాలయమైన ఒంటిమిట్ట రామాలయాన్ని అధ్యాత్మిక పర్యాటకం (టెంపుల్ టూరిజం) పరిధిలోకి తీసుకువచ్చే ప్రతిపాదన ఉందని, త్వరలోనే ఒంటిమిట్ట పుణ్యక్షేత్రాన్ని అధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. శాసనమండలిలో సభ్యులు వి.రామ చంద్రారెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి దుర్గేష్ స్పష్టమైన వివరణనిచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ టెంపుల్ టూరిజం క్రింద ఒంటిమిట్ట సీతారామ స్వామి దేవాలయాన్ని పూర్తిస్థాయిలో ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనను కూటమి ప్రభుత్వం చేస్తుందన్నారు. ఆ దేవాలయం క్రింద చుట్టు ప్రక్కల ఉన్న దేవుని గడప లక్ష్మీ వెంకటేశ్వర స్వామి టెంపుల్, పుష్పగిరి చెన్నకేశవ స్వామి టెంపుల్, బ్రహ్మాంగారి మఠం, ఒంటిమిట్ట కోదండ రామాలయం టెంపుల్, గండి శ్రీ వీరాంజనేయ స్వామి టెంపుల్, యాగంటి ఉమా మహేశ్వర స్వామి టెంపుల్, నందవరం చౌడేశ్వరి మఠం, మహానందీశ్వర స్వామి టెంపుల్ లను కలుపుతూ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మార్చాలన్న ఆలోచనను చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఒంటిమిట్ట సీతారామ స్వామి వారి దేవాలయం తిరుపతి తిరుమల దేవస్థానం అధీనంలో నడుస్తోందని తెలిపారు. ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చిన పాలసీ ద్వారా ఆధ్యాత్మిక టూరిజంకు కొన్ని టెంపుల్స్ ని, ఎకో టూరిజం, అడ్వెంచర్ టూరిజం, వెల్ నెస్ టూరిజం ఇలా వివిధ రకాల టూరిజం లతో పాటు విభిన్న సర్యూట్ లను ఏర్పాటు చేయాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు.

చుట్టు పక్కల ప్రదేశాలను సర్యూట్ గా తయారు చేసి ఆ ప్రాంతాలకు ప్రత్యేక ఐన్సుల్ని, టూరిజం ప్యాకేజీని ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆలోచిస్తున్నామన్నారు. ఒంటిమిట్ట చెరువును పూర్తిస్థాయిలో ఆధునికీరించి చెరువులోకి నీరు వచ్చే విధంగా చేస్తున్నామని, అంతేగాక ఆ చెరువులో బోటింగ్ కూడా ఏర్పాటు చేయాలని భావిస్తున్నామన్నారు. ఆ చుట్టు ప్రక్కల ఉన్న ఇతర దేవాలయాలను కలుపుకొని సర్యూట్ తయారుచేస్తే పర్యాటకులు రెండు మూడు రోజులు ఉండేందుకు అవకాశం ఉంటుం దని, అలా ఉండాలంటే అక్కడ రిసార్ట్స్ లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంటుందన్నారు.

గడిచిన ఐదేళ్లలో ఒంటిమిట్ట సమీపంలోని హరిత రిసార్ట్స్ నిర్వహణానికి గురయ్యాయని మంత్రి దుర్గేష్ తెలిపారు. ప్రస్తుతం అక్కడ హరిత రిసార్ట్స్ లో కేవలం 4 గదులు మాత్రమే ఉన్నాయని, వాటిని శు భ్రపరిచి, వాటి సంఖ్యను పెంపొందించి మరిన్ని సౌకర్య వంతమైన రూమ్స్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. పరిశుభ్రత, భక్తుల సౌకర్యాల విషయంలో నాడు తీసుకున్న నిర్ణయాల వల్ల గడిచిన ఐదారేళ్లుగా ఒంటిమిట్ట క్షేత్రం అలక్ష్యానికి గురైందని విమర్శించారు. క్యూ లాన్ కోట్ తో ఇంటిగ్రేట్ చేసి మల్టీ లాంగ్వేజ్ యాక్టివిటీని ఏర్పాటు చేయాలని, అక్కడికి వచ్చిన వారు పూర్తిస్థాయిలో తెలుగు, ఇంగ్లిష్, హిందీ, తమిళం కూడా స్థల ప్రాశస్త్యం గురించి తెలియజేయాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. అదే విధంగా అక్కడున్న రెస్టారెంట్ అధ్వానంగా నడుస్తోందని, దాన్ని ఆధునీకరించి పూర్తిస్థాయిలో భక్తులకు, పర్యాటకులకు అందుబాటులోకి తెచ్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీం ద్వారా రాష్ట్రంలో టెంపుల్స్ డెవలప్ మెంట్ కి అవకాశం ఉందని మంత్రి దుర్గేష్ అన్నారు. ఈ మధ్యనే రాష్ట్ర పర్యాటకాభివృద్ధి విషయమై కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్ ను ఢిల్లీలో కలిసి చర్చించానని గుర్తుచేశారు. రాష్ట్రంలో దాలా టూరిజం ప్రాజెక్టులకు ప్రతిపాదనలు రూపొందించామని, తమ ప్రతిపాదనలకు కేంద్రమంత్రి సూత్రప్రాయంగా అంగీకరించారని, రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధికి మంచి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని తమతో అన్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. ఏప్రిల్ తర్వాత ఒంటిమిట్ట క్షేత్రంపై పూర్తిస్థాయిలో దృష్టిసారించి అధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఈ సందర్భంగా శాసనమండలిలో మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు.

రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ముందస్తు చర్యలు తీసుకోవాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- అనకాపల్లి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ గనుల శాఖ, రవాణా శాఖ, పోలీసు శాఖ అధికారులను కోరారు. ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, జిల్లా కలెక్టర్ కు సంబంధిత అధికారులకు లేఖ రాయడం జరిగిందని తెలియపరిచారు. విజయ రామరాజుపేట వద్ద ఇబేవల రైల్వే ట్రాక్ అండర్ బ్రిడ్జిని పెద్దపెద్ద రాళ్లతో వెళుతున్న లారీ రైల్వే ట్రాక్ వద్ద ఉన్న గడ్డర్ ను ఢాటీ ట్రాక్ ను చిన్నాభిన్నం చేసిందని అన్నారు. పైగా గుర్తిన తర్వాత లారీ తో పాటుగా డ్రైవర్ పరారీలో ఉన్న పరిస్థితి నెర్పడిందన్నారు. దీనికి సుమారు 250 మంది రైల్వే సిబ్బంది ఉదయం తెల్లవారు 4 గంటల నుండి ఎండలో మధ్యాహ్నం వరకు కష్టపడి బాగు చేస్తేనే గాని రైల్వే ట్రాక్ పునరుద్ధరణ కాలేదని అన్నారు. అదేవిధంగా రెండు రోజుల క్రితం మునగపాకలో బదే క్వారీ లారీ ఒక వ్యక్తిని ఢీకొని అదే వ్యక్తి తలపై నుండి లారీ వెళ్లడంతో సదరు వ్యక్తి అక్కడకక్కడే మరణిం చడం జరిగిందని అన్నారు. ఇలా అనకాపల్లి పరిధిలో అనేక సంఘటనలు జరుగుతున్నా యన్నారు. దీన్ని నివారించాల్సిన అవసరం అందరిపై ఉందని అన్నారు. భారీ వాహనా లను తుమ్మపాల దాటిన వెంటనే బొజ్జన్న కొండ మీదుగా ట్రాఫిక్ లో మళ్లించవలసిన అవసరం ఉందన్నారు. బొజ్జన్న కొండ దాటిన తర్వాత పైచే మీదకి వెళ్లడానికి యూటర్న్ తీసుకోవడానికి రోడ్డును రోడ్డు భవనాల శాఖ అధికారులు వెడల్పు చేయవలసిన అవసరం ఉందన్నారు. అధిక బరువుతో కూడిన లారీలు లోడ్లు మీదవెళ్లడం వల్ల అవి అదుపు తప్పుతున్నాయని దీన్ని అరికట్టవలసిన అవసరం ఉందన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు మంచి రోడ్లను అందించి ప్రాణనష్టాన్ని తగ్గించడమే ధ్యేయంగా పనిచేయాలని స్పష్టంగా తెలియజేస్తున్నా రన్నారు. అనకాపల్లి జిల్లాలో ఉన్న గనుల శాఖ అధికారులు ఎవరూ కూడా సరైన రీతిలో వాహనాలను తనిఖీ చేయడం గాని, అనుమతులు ఉన్నాయా లేదా అని తనిఖీ చేయడం గానీ, ప్రతిరోజు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ ముందస్తు చర్యలు తీసుకోవడం గాని, ప్రాంతాలను పర్యవేక్షించడాలే ఆలోచన గాని ఏమీ లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ అధికారులు కేవలం జీతాలు తీసుకోవడానికి పరిమితం అయ్యారు తప్ప ఎటువంటి పనిచేయడం లేదని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా అధికారులు ప్రవర్తిస్తున్నారని దీన్ని ఉపక్షేక్షించేది లేదని స్వయంగా నారా చంద్రబాబునాయుడు గారు తెలియజేశారని అన్నారు. కాబట్టి అధికారులు అందరూ సమన్వయంతో అనకాపల్లి ప్రజల ప్రాణాలకు విలువనిచ్చి ముందస్తు చర్యలు చేపట్టి అధికారులందరూ ప్రమాదాలను నివారించాలని అన్నారు. నిన్న జరిగిన ప్రమాదం తరువాత రైల్వే అధికారులు తమ పని చేశారని ఆ తర్వాత అధికారులు చేయవలసిన గడ్డన్న పట్టిన్నంగా మరలా ఏర్పాటు చేయడం, నియమ నిబంధన ప్రకారం స్పీడు బ్రేకర్లకు లైట్లు వెలిగే విధంగా ఏర్పాటు చేయడం వంటి పనులను చేయలేదని కనీసం సంఘటన జరిగి 48 గంటలు అయినప్పటికీ అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకోలేదన్నారు.

తానా సభలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం



అమరావతి, (విశాఖ సమాచారమ్):- ఈ ఏడాది జులై 3 నుంచి 5 వరకు అమెరికాలోని డెట్రాయిట్‌లో జరిగే తానా సమావేశాలు రావాల్సిందిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని తానా ప్రతినిధులు ఆహ్వానించారు. తానా వైస్రన్ గంగాధర్ నాదెళ్ల, తానా కాన్ వెన్స్ డెరక్టర్ సునీల్ పాంత్రా, మాజీ ప్రెసిడెంట్ జయరాం కోమటి పలువురు ఎన్నారైలు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

తెలంగాణలో పెట్టుబడులకు రష్యా ప్రతినిధుల ఆసక్తి

హైదరాబాద్, (విశాఖ సమాచారమ్):- పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపించిన రష్యా ప్రభుత్వ ప్రతినిధులకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశ మందిరంలో రష్యా ప్రభుత్వ ప్రతినిధులు మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, పారిశ్రామికవేత్తలకు కల్పిస్తున్న ప్రోత్సాహకాలను మంత్రి వివరించారు. గ్లోబల్ కేపిటల్ ఆఫ్ ఏఐ గా తెలంగాణను తీర్చి దిద్దేందుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా 200 ఎకరాల్లో ఏఐ సిటీ ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ప్రాజెక్టులో రష్యా కంపెనీలు పెట్టుబడులు పెట్టేలా చొరవ చూపాలని ప్రతినిధులను కోరారు. ఏఐ, ఎమర్జింగ్ టెక్నాలజీస్ లో ప్రపంచ స్థాయి నిపుణులను తయారు చేసేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. ప్రపంచంలోని అత్యుత్తమ కంపెనీల్లో అధిక శాతం తెలంగాణలో తమ కార్యకలాపాలను నిర్వర్తిస్తున్నాయన్నారు. జీసీసీలకు హబ్ , వ్యాక్సీన్ కేపిటల్‌గా హైదరాబాద్ మారిందన్నారు. యూఎస్ తర్వాత అతిపెద్ద జీసీసీని అమ్జెన్ హైదరాబాద్ లో ఏర్పాటు చేయడం తమకు గర్వకారణమన్నారు. టీ హబ్, టీ వర్క్స్ వంటి సంస్థల ద్వారా నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఐటీ, ఇన్నోవేషన్, ఎమర్జింగ్ టెక్నాలజీస్, ఇతర అంశాల్లో రష్యా ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. పౌర సేవలను ప్రజల ముంగిటకు చేర్చేందుకు రష్యాలో అమలవుతున్న ఉత్తమ పద్ధతులపై అధ్యయనం చేస్తామన్నారు.

మన ఇంటి పిచ్చుకలను మనమే కాపాడుకోవాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- మన ఇంటి పిచ్చుకలను మనమే కాపాడుకోవాలి అని డాక్టర్ వివిస్ కృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ విజయ బాబుకోరారు. బుధవారం ఉదయం మద్దిలపాలెంలోని కళాశాల లో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ ఆధ్వర్యంలో " ప్రపంచ పిచ్చుకల దినోత్సవం" సందర్భంగా పిచ్చుకల కు గూళ్ళు, మంచి నీటి పాత్రలు ఏర్పాటు చేసిన తర్వాత ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పక్షుల కోసం నీరు అందుబాటులో ఉంచాలన్నారు. పిచ్చుకల కోసం గూళ్ళు ఏర్పాటు చేయాలి. బియ్యం పిండితో ముగ్గులు వేయాలని కోరారు. గ్యాస్ ముగ్గులో ముగ్గులు వేస్తే పర్యావరణానికి నష్టం అని అన్నారు.

గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం మాట్లాడుతూ గడిచిన 25 సంవత్సరాలుగా తాము పిచ్చుకలకు గూళ్ళు, పక్షులు, వన్య ప్రాణులు కోసం మట్టి పాత్రలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పిచ్చుకలు ప్రకృతి ఆధారంగా పండించే పంటలకూ, మానవాళి మనుగడకూ ఉపకరిస్తాయని వివరించారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి జయ, బోటనీ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ ఎన్ పద్మావతి, టీచింగ్ ఫ్యాకల్టీ డాక్టర్ ఎం హెడ్ డి పద్మావతి, డాక్టర్ స్వామినాయుడు, డాక్టర్ రామలక్ష్మణ్, సుజాత, ఆంధ్రా యూనివర్సిటీ సోషల్ వర్క్ విద్యార్థులు కేదార్జి, టి నిఖిత, వి.భానుప్రసాద్, గ్రీన్ వాలంటీర్లు జె రాజేశ్వరి, ఐ కృష్ణ కుమారి తదితరులు పాల్గొని మాట్లాడారు.

తాగునీటి పైపులైనుకు శంకుస్థాపన

పరవాడ, (విశాఖ సమాచారమ్):- జీవీఎంసీ 79 వ వార్డు పరిధి దేశపాత్రునిపాలెం సాయి నగర్ కాలనీలో 20 లక్షల రూపాయలతో త్రాగునీరు పైపులైను పనులకు స్థానిక కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సహాయ సహకారాలతో వార్డులో నీటి సమస్య లేని వార్డు గా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ సప్లై అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

తాళ్లపూడి, (విశాఖ సమాచారమ్):- కొవ్వూరు నియోజకవర్గం , తాళ్లపూడి మండలం రావూరుపాడు బస్సు షెల్టర్ దగ్గర సుమారు 40 నుండి 45 సంవత్సరముల వయసు గల మగ వ్యక్తి గత నాలుగు రోజులుగా బిక్షాటన చేస్తూ బధవారం మృతి చెందినట్లు స్థానికులు చెప్పినట్లు ఎస్సై. టి రామకృష్ణ తెలిపారు. మతి స్థిమితం సరిగా లేని వ్యక్తిగా ఉండేవాడని స్థానికులు సమాచారం ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఆ వ్యక్తికి సంబంధించిన బంధువులు ఎవరైనా ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్ సంప్రదించాల్సిందిగా ఎస్ఐ. తెలిపారు.

2025-26 విద్యాసంవత్సరంలో ఇంటర్ అడ్మిషన్లు

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):- సర్వ శిక్షా అభిక కె.జి.బి.వి. ప్రత్యేకతలు ఇంటర్మీడియట్ ఉన్నత విద్యార్హతలు, అనుభవం, అంకిత భావం కలిగిన ఉపాధ్యాయులచే విద్యా బోధన. క్రమ శిక్షణ, ఉత్తమ ఫలితాల సాధనలో " కె.జి.బి.వి." లు ముందంజలో ఉన్నాయి. అన్ని ప్రభుత్వ పథకాలతో పాటు ఉచిత విద్య మరియు వసతి కల్పించబడును. 6 నుండి 12 తరగతులు వరకు ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన. బిఎఫ్ఐ మరియు ట్యాబ్ ల ద్వారా విద్యాబోధన మరియు భారత్ స్కౌట్ యూనిఫాం. పాల్ ట్యాబ్ ల్యాబ్ తరగతులు ద్వారా విద్యాయబోధన చేయబడును. ప్రతి రోజు యోగా తరగతులతో పాటు, ఆరోగ్య వ్యాయామ విద్య మరియు క్రీడలు మా ప్రత్యేకత. "కె.జి.బి.వి." లు బాలికలకు అత్యంత సురక్షిత కేంద్రాలు, 22 దరఖాస్తుల విధానం బాలికలకు మాత్రమే "ఇంగ్లీష్ మీడియం" 22-03-2025 నుండి 11-04-2025 (https://apkgbv.apcfss.in) వెబ్ సైట్లో ధరఖాస్తు చేసుకొనవలెను. మీ సేవా కేంద్రాలు మరియు గ్రామ సచివాలయాల ద్వారా అప్లై చేసుకొనవచ్చును. ఆన్ లైన్ ధరఖాస్తు చేసుకొనుటకు విద్యార్థి యొక్క ఆధార్ కార్డు, ప్రస్తుత పాస్ పోర్ట్ సైజ్ ఫోటో మరియు తల్లిదండ్రుల యొక్క ఆధార్ కార్డ్ తీసుకొని వెళ్లవలెను. (అవకాశం ఉన్నవారు ఆదాయ ధృవీకరణ పత్రము మరియు కుల ధృవీకరణ పత్రములను జత పరచవలెను. ౨ ఐది మానివేసిన ఐది వయస్సు ఆడపిల్లలు, అనాధ పిల్లలు, తల్లి/తండ్రి కోల్పోయిన ఆడపిల్లలు సంబంధిత ధృవీకరణ పత్రాలను కచ్చితంగా జతపర్చవలెను.

22న శ్రీ గౌరీ గ్రంథాలయంలో విద్యుత్ వినియోగదారుల సదస్సు

సీజీఆర్ఎఫ్ ఛైర్పర్సన్ బి.సత్యనారాయణ రాక

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- నిరుద్యోగుల శిక్షణా కేంద్రం, ఉపాధి కల్పనకు దిక్సూచి 83 ఏళ్ల ఘన చరిత్ర కల్గిన అనకాపల్లి శ్రీ గౌరీ గ్రంథాలయం 83వ వార్షికోత్సవం సందర్భంగా కన్సూమర్ అర్గనైజేషన్స్ ఫెడరేషన్, అనకాపల్లి మండల వినియోగదారుల మండలి సహకారంతో ఈ నెల 22న శనివారం ఉదయం 10 గంటకు శ్రీ గౌరీ గ్రంథాలయంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్)-(ప్రయోజనాలు' అంశంపై సదస్సు జరగనుంది. సదస్సుకు ముఖ్యఅతిథిగా ఏపీ ఈపీడీసీఎల్ సీజీఆర్ఎఫ్ ఛైర్పర్సన్, విశ్రాంత న్యాయమూర్తి బి. సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులరిటీ కమిషన్ రాష్ట్ర సలహా కమిటీ సభ్యులు కాండ్రేగుల వెంకటరమణ హాజరవుతారని సదస్సు సమన్వయకర్త శరగడం శ్రీనివాసరావు (దాస్) ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యుత్ బిల్లింగ్లో లోపాలు, విద్యుత్ తీగలు (కేబుల్స్) మరమ్మత్తులు, ట్రాన్స్ఫార్మర్లో మరమ్మత్తులు లేదా కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ స్థానంలో మరమ్మత్తు చేయబడిన లేదా కొత్త ట్రాన్స్ఫార్మర్ అమర్చుట, మీటర్లు కాలిపోవుట, విద్యుత్ ఓవర్లోడ్ హెచ్చుతగ్గులు, మీటర్ల లోపాలు, విద్యుత్ సర్దీసులు జారీలో జాప్యం, అదనపు లోడు మంజూరు, యజమాని పేరు, కేటగిరి, ఇతర మార్పిడి అంతాలు, విద్యుత్ వినియోగదారుల బిల్లుల్లో లోపాలు సరిచేయుట, బిల్లుల చెల్లింపు తర్వాత, విద్యుత్ సరిచేయుట, సరఫరా పునరుద్ధరణ, ఇతర విద్యుత్ వినియోగదారుల సమస్యలను సీజీఆర్ఎఫ్ న్యాయస్థానం ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. సమస్యలున్న విద్యుత్ వినియోగదారులు నిర్ణీత దరఖాస్తులో లిఖితపూర్వకంగా సదస్సులో ఫిర్యాదు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దరఖాస్తులు శ్రీ గౌరీ గ్రంథాలయంలో లభిస్తాయని, వివరాలకు 9247166511, 7396037888 మొబైల్ నెంబర్లను సంప్రదించాలని శరగడం శ్రీనివాసరావు ఆ ప్రకటనలో తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యవర్గ ఎన్నికలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ (1104) సర్వ సభ్య సమావేశం వివేకానంద చారిబుల్ ట్రస్ట్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా సంఘ నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. సభ్యులందరూ ఏకగ్రీవంగా అనకాపల్లి బ్రాంచ్ యూనియన్ అధ్యక్షులుగా పడాల సోమన్న దొర, కార్యదర్శిగా అనకాపల్లి నూకరాజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిప్యుటీ(బదు జిల్లాల యూనియన్ సెక్రెటరీ) వి ఎస్ ఆర్ కే గణపతి, రీజినల్ సెక్రెటరీ ఎస్. చిరంజీవుల పర్యవేక్షణలో ఎన్నికలు జరిగాయి. అనకాపల్లి డివిజన్ బ్రాంచ్ కార్యవర్గ సభ్యులను కూడా వారి పేర్లను ప్రకటించారు. ఈ సందర్భంగా గణపతి మాట్లాడుతూ (1104) యూనియన్ అభివృద్ధికి అందరూ సహాయ సహకారాలు అందించాలని ఆయన తెలియజేశారు. గతంలో కంటే నేడు టెక్నాలజీ అభివృద్ధి చెందిందని, మన పని చేస్తున్న సంస్థ పై, టెక్నాలజీ లో అందరూ అవగాహన ఉంటేనే, మన సమస్యలు పోరాడి సాధించుకు వచ్చునని ఆయన తెలియజేశారు. మన యూనియన్ ద్వారా ఎన్నో పోరాటాలు చేసి హక్కులు సాధించామని ఆయన తెలియజేశారు. గత ప్రభుత్వం జిల్లాలు విభజన చేయడం వల్ల మనకు నష్టం వాటిల్లిందని ఆయన తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ శాఖలో పోస్టులు ఖాళీలు ఉన్నాయని, వాటిని త్వరితగతిన భర్తీ చేయాలని ఆయన కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో (1104) యూనియన్ ముందుంటుందన్నారు. యూనియన్ న్యాయపోరాటాలు చేసి నష్ట పోయిన కార్మికులకు తిరిగి ఉద్యోగం వచ్చేలా చేసింది అంటే అది 1104 యూనియన్ కృషి అని తెలియజేశారు. అనంతరం రాష్ట్ర యూనియన్ నాయకులకు అనకాపల్లి బ్రాంచ్ తరపున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వర్మంగ్ (ప్రెసిడెంట్.గా పేరవు వెంకట రాంబాబు అర్గనైజింగ్ సెక్రటరీగా ఓ. శ్రీనివాసరావు, సి.హెచ్. వి.సత్యనారాయణ ఆఫీస్ సెక్రటరీగా సిహెచ్ వి. వి కుమార్, ట్రెజరర్గా వెంపలి శంకర రావు, వైస్ ప్రెసిడెంట్గా కరణం ఈశ్వరరావు,ఎన్నిక కావడం జరిగింది. ఈ కార్యక్రమము లో రీజనల్ ఉపార్యక్షులు చవిలిని నర్సింగ రావు , రీజనల్ అసిస్టెంట్ సెక్రటరీ పి. కుంచుబాబు, యూనియన్ సభ్యులు, పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలి

పరవాడ, (విశాఖ సమాచారమ్):- గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. పరవాడ మండలం గొల్లవాణిపాలెం గ్రామంలో బుధవారం ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్లో రెండు లక్షల కోట్లు కేటాయించాలని కుటుంబానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని కార్మికులు నినాదాలు చేశారు. అనంతరం గని శెట్టి మాట్లాడుతూ రూ 600 రోజుకి వేతనం చెల్లించాలని పే స్లిప్పులు ఇవ్వాలని గని శెట్టి డిమాండ్ చేశారు. చేసిన పనులకు బిల్లులు చేల్లించక పోవడంతో కూలీల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం తక్షణమే సమస్య పరిష్కారం చేయాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కూలీలకు సకాలంలో బిల్లులు చేల్లించడం లెదన్నారు గత మూడు సంవత్సరాలుగా బడ్జెట్లో నిదులకు కోత విదించి మేటిరియల్ చార్జీలు పెంచేసారని తెలిపారు దీంతో ముందుగా కాంట్రాక్టర్లకు బిల్లులు ముందు చెల్లించి కూలీలను తర్వాత చెల్లిస్తున్నారని తెలిపారు, 40 శాతం సమ్మర్ ఎలవెన్సులు అధికంగా చెల్లించాలన్నారు. పని ప్రదేశంలో మెడికల్ కిట్లు, టెంటు, మంచినీరు, ఇవ్వాలని డిమాండ్ చేశారు. తట్టా, పారా, గునపాపం టెంట్లు వంటి వాటికి కోత పెట్టారని తెలిపారు. రవాణా చార్జీలు కూడా ఎత్తివేయడం దుర్మార్గం అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం పథకాన్ని నిర్వీర్యం చేసే చర్యలను కార్మికులు అడ్డుకోవాలని గని శెట్టి పిలుపునిచ్చారు. కేటాయిస్తున్న నిధులు కూడా 2019- 20 లో 71 వేల కోట్లు కేటాయించగా 2024 కి వచ్చేసరికి పెంచకపోగా రూ 68వేల కోట్లకు తగ్గించారు. ఉపాధి హామీ కార్మికులు ఐక్యంగా పోరాడి పథకాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలి రెడ్డి. అప్పారావు, ఏ వరలక్ష్మి, మనీ, పార్వతి, ఉమా, అప్పల నరసింహా, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఎయిడెడ్ ఫ్యాకల్టీని వెనక్కి పంపాలి: పరిరక్షణ సమితి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- ఆంధ్ర యూనివర్సిటీలో వైసీపీ ప్రభుత్వంలో ప్రసాద్ రెడ్డి సైన్యంగా పేరుపడినటువంటి ఎయిటెడ్ ఫ్యాకల్టీని డిప్యూటేషన్ కాలం పూర్తయినందున మరియు గవర్నమెంట్ వెనక్కి పంపమని పదేపదే యూనివర్సిటీ అధికారులకు ఉత్తరాలు రాయటం అధికారులు ఈ విషయాన్ని గోప్యంగా ఉంచడం తెలిసిన విషయమే. ప్రస్తుతం ఫుల్ టైం వైస్ ఛాన్సలర్ ఆంధ్ర యూనివర్సిటీ కి రావడం దీనిపైన దక్షిణ నిర్ణయాన్ని తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. మాజీ విసి ప్రసాద్ రెడ్డి సైన్యాన్ని వెంటనే వెనక్కి పంపేయాలని ఆంధ్ర యూనివర్సిటీ టీచర్ జేఏసీ, ఆంధ్ర యూనివర్సిటీ పరిరక్షణ సమితి మరియు అతిథియోధ్యాపకుల సంఘం డిమాండ్ చేస్తుంది.

ఎయిడెడ్ అధ్యాపకులను వెనక్కి పంపి అతిథి అధ్యాపకులకు నెలవారి జీతాలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాం అదే రకంగా వారికి అధిక మొత్తంలో జీతాలను ఆంధ్ర యూనివర్సిటీ అందించడం వలన ఆంధ్ర యూనివర్సిటీ పై అధిక ఆర్థిక భారం పడుతుంది తక్షణమే వారిని వెనక్కి పంపాలని లేనిపక్షంలో ఆందోళనకు అందరూ కూడా సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నారు. పోరాట సమితి సభ్యులు డాక్టర్ ఎం సురేష్ మీనన్ డాక్టర్ పొన్నాల శ్రీనివాస్ డాక్టర్ దాస్ డాక్టర్ శిరీష్ తదితరులు ఒక ప్రకటనలో తెలియజేశారు. అదే రకంగా యూనివర్సిటీకి రాసినటువంటి లెటర్ ని పొందవరచటం జరుగుతుంది.

కూటమి ప్రభుత్వం వచ్చి ఏది నెలలు దాటుతున్న చేసింది ఏది లేదు

నందికొట్కూరు, (విశాఖ సమాచారమ్):- తల్లికి వందనం అమ్మ ఒడి పథకం ఏమైనది అని అడిగితే వల్లభనేని వంశీ మమ్మల్ని తిట్టాడు అంటున్నారు.

రైతులకు 20,000 ఏమైంది రా! అని అంటే, పోసాని కృష్ణ మురళీకృష్ణ పచ్చి బూతులు తిట్టాడు మమ్మల్ని అంటున్నారు.

అంటే మనమడిగే దానికి, ప్రజలు అడిగే దానికి, వాళ్ళు చెప్పే సమాధానానికి ఎక్కడా కూడా పొంతన లేదు అని వాళ్ళానం చేశారు.

మీరు రాసి పెట్టుకోండి ఈ నాలుగేళ్లు కూడా ఇదే బీద ఎడుపులు ఉంటాయి తప్ప, రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం చేసేది ఏమీ లేదన్నారు.

గత 2024 ఎలక్షన్లో మేము ఓట్లు అడుగుటకు వెళితే వేసేయాల లెండి అన్నారు ప్రజలు, వచ్చే 2029 ఎలక్షన్ లో టిడిపి వాళ్ళు ఓట్లు అడగదానికి ప్రజలు ముందుకు వెళితే చెప్పులు, చీపుర్లు, రెడీగా ఉన్నాయని ముందు కొట్టి, అప్పుడు ఓట్లు వేస్తారని బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి తెలియజేశారు.

25న తిరుమంజనం, 30న ఉగాది ఆస్థానం

తిరుమల, (విశాఖ సమాచారమ్):- విశ్వావసు నామ సంవత్సర తెలుగు ఉగాదిని పురస్కరించుకుని, టీటీడీ శ్రీవారి ఆలయంలో మార్చి 25వ తారీఖున కొయిల్ ఆల్వార్ తిరుమంజనం నిర్వహించనుంది.

అదే విధంగా, మార్చి 30 ఆదివారం నాడు శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని, సహస్ర దీపాలంకార సేవ మినహా అన్ని ఆర్జిత సేవలను రద్దు చేశారు.

మార్చి 25 , 30 తేదీలలో ప్రోటోకాల్ పరిధిలోని విఐపి లకు మాత్రమే బ్రేక్ దర్శనాలు ఉంటాయి. ఈ కారణంగా మార్చి 24వ తారీఖున, అదే విధంగా మార్చి 29న విఐపి బ్రేక్ దర్శనాలకి సంబంధించి ఎటువంటి సిఫార్సు లేఖలను స్వీకరించడం జరగదు. ఈ అంశాలని భక్తులు దృష్టిలో ఉంచుకొని టీటీడీకి సహకరించవలసిందిగా అధికారులు కోరారు.

మంగళగిరిలో వంద పడకల ఆసుపత్రి

అమరావతి, (విశాఖ సమాచారమ్):- మంగళగిరి సమీపంలోని చినకాకానివద్ద ప్రతిష్ఠాత్మకంగా నిర్మించతలపెట్టిన వందపడకల ఆసుపత్రిని భవిష్యత్తులో జి ప్లస్ 3 కి విస్తరించేలా నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. వందపడకల ఆసుపత్రి నిర్మాణంపై ఆసుపత్రి సాధన కమిటీ సభ్యులు, అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... డాక్టర్లు, నర్సులు, పేషెంట్ల బంధువులు, , రోగులకు వేర్వేరు నడకదారులు ఉండేవిధంగా డిజైన్ లో మార్పులు చేయాలన్నారు. వైద్యులు, సిబ్బంది ప్రశాంతవాతావరణం ఉంటేనే మెరుగైన వైద్యం అందించగలరని చెప్పారు. మంగళగిరి వంద పడకల ప్రభుత్వ హాస్పటల్ ట్రిడిషనల్ గా కాకుండా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గా ఉండాలని అన్నారు. మంగళగిరి హాస్పటల్ నిర్మాణం ఈ ప్రాంత వాసుల దశాబ్దాల కల అని, ఎట్టి పరిస్థితుల్లో నాణ్యత విషయంలో రాజీపడవద్దని అన్నారు. ఇటీవల కాలంలో డ్రగ్ అడిక్షన్ కేసులు ఎక్కువగా వస్తున్నందున ఆసుపత్రిలో ప్రత్యేకంగా డిఅడిక్షన్ సెంటర్ ను కూడా ఏర్పాటుచేయాలని సూచించారు. ఫ్యామిలీ మెడిసిన్, ప్రివెంటివ్ మెడిసిన్ విభాగాలను కూడా ఏర్పాటుచేసేందుకు ప్రత్యేక గదులు నిర్మించాలన్నారు. సాధన కమిటీ సూచనల మేరకు డిజైన్ లో పలు మార్పులు, చేర్పులు చేశారు. ఈ కార్యక్రమంలో

ఎపిఎన్ఎంఐటి వైస్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, మంగళగిరి మున్సిపల్ కమిషనర్ హాలీమ్ బాషా, ఎస్ఇ చిట్టిబాబు, మంగళగిరి ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ స్నేహరాజ్, హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు మాజేటి వంశీకృష్ణ, మాగంటి ప్రసాద్, రాజు నాయుడు, భారతీదేవి, సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వెంకన్నకు బహుకరించిన బంగారు, వెండి కానుకల వివరాలు వెల్లడించాలి

బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):- పద్మావతి వెంకన్న కళ్యాణోత్సవాలలో స్వామివారికి బహుకరించిన బంగారు, వెండి కానుకల వివరాలు వెల్లడించాలని జనసేన నేత అడపా నరసింహమూర్తి, బీజేపీ మండల కార్యదర్శి దొండా నానాజీ మంగళవారం దేవాదాయ శాఖ కమిషనర్ దేవాదాయ అధికారులు హుండీలలో నగదు వివరాలు మాత్రమే వెల్లడించారని, భక్తులు సమర్పించిన ముడుపులు, బంగారు, వెండి కానుకలు వెల్లడించకపోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయన్నారు. మీడియా సమక్షంలో బంగారు, వెండి కానుకల వివరాలు వెల్లడించాలని వారు డిమాండ్ చేశారు.

పరవాడ జర్నలిస్ట్ ఎలక్ట్రానిక్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

పరవాడ, (విశాఖ సమాచారమ్):- అనకాపల్లి జిల్లా పరవాడ మండలం జర్నలిస్ట్ ఎలక్ట్రానిక్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక లంకెలపాలెం ఫంక్షన్ హాల్ లో ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షుడిగా నందరపల్లి రామ (ఐ న్యూస్) ఉపాధ్యక్షుడిగా నాగరాజు (6 టీవీ) కార్యదర్శిగా చందు (హెచ్ఎంటీవీ), ఉప కార్యదర్శిగా విందుల రాము(మైగా 9 న్యూస్), కోశాధికారిగా సీ.హెచ్ సునీల్ కుమార్ (ఆర్ టీవీ),ఉప కోశాధికారిగా దారని త్రినాథ్ (జై భారత్ న్యూస్) ఎన్నికయ్యారు. సభ్యులు సి.హెచ్ లక్ష్మణ రాజు.(డిగ్ న్యూస్),త్రినాథ్ స్టార్ 9 న్యూస్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా అధ్యక్షుడు రామ మాట్లాడుతూ యూనియన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని సభ్యులందరికీ హామీ ఇచ్చారు.

మీ పట్టుదలకు సెల్యూట్ : సీఎం చంద్రబాబు

వెంగళరావుపాలెం : నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బారీ విల్మోర్ సురక్షితంగా భూమికి తిరిగి రావడంపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. అంతర్జాతీయ స్పేస్ స్టేషన్ నుంచి 286 రోజుల తర్వాత ఎట్టకేలకు వారిద్దరూ పుడమిపైకి తిరిగి రావడం సంతోషంగా ఉందని తెలిపారు. సునీతా, విల్మోర్ ప్రయాణం అదర్శప్రాయమైన మానవ సంకల్పం, జట్టు కృషిని చూపిస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు.

వారిద్దరూ తిరిగొచ్చేలా కృషి చేసిన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. వ్యోమగాముల బలం, పట్టుదలకు తాను సెల్యూట్ చేస్తున్నట్లు చెప్పారు. సునీత విలియమ్స్, బారీ విల్మోర్ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నట్లు ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

ఏపీ శాసనసభ అభినందనలు..

మరోవైపు భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ బృందానికి ఆంధ్రప్రదేశ్ శాసనసభ అభినందనలు తెలిపింది. సునీతా విలియమ్స్ భూమిపైకి సురక్షితంగా తిరిగి రావటం శుభపరిణామమని శాసనసభ స్పీకర్ అన్నయ్యపాత్రుడు అన్నారు. సునీతకు ఇది మూడో అంతరిక్ష యాత్రని, ఇప్పటివరకూ ఆమె 608 రోజులు అంతరిక్షంలో గడిపిన ఘనత సాధించారని చెప్పుకొచ్చారు. శాస్త్రీయ పరిశోధనలపై సునీతకు ఉన్న ఆసక్తి, పట్టుదల.. క్లిష్ట పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయని ఆమె ధైర్య సాహసాలు ప్రశంసనీయమని కొనియాడారు.

ఆరు ఎకరాల జీడీ తోట దగ్ధం

ప్రభుత్వం ఆదుకోవాలని గిరిజన రైతులు విజ్ఞప్తి

కొయ్యూరు, (విశాఖ సమాచారమ్):- మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంటన్నర ప్రాంతంలో యు.చిడిపాలెం గ్రామంలో పల్లాల అబ్బాయి రెడ్డి మాజీ సర్పంచ్ మూడున్నర ఎకరాలు పల్లాల పద్మ ఎకరంన్నర పల్లాల లక్ష్మమ్మ అర ఎకరం పల్లాల శ్రీనివాసరెడ్డి అర ఎకరం పల్లాల వీరవరెడ్డి ఆరెకరం మంటల్లో మాడి పోయాయి రైతులు గగ్గోలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం ఎరువులు వేసి డిసెంబర్ నెల నుండి క్రిమిసంహారక మందులు తెగులు మందులు భూత మందులు కొట్టకొని వేరే పంటల్లో షాపుకారులకు మిగిలిన అప్పులు ఈ పంట కోసం చేసిన అప్పులు కుటుంబ అవసరాల కోసం చేసుకొన్నఅప్పులు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తూ సంవత్సరానికి ఒకసారిఎకరానికి 50 నుండి 60 వేల వరకు పంట చేతికి వచ్చే సమయంలోఈ విధంగా జీడి మామిడి తోట కాలిపోవడంతో తమకు తీరని నష్టం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వం ఏదో విధంగా ఆదుకోవాలని గిరిజన రైతులు కోరుతున్నారు.

అన్నప్రసాద కేంద్రంలో అదనపు ఈవో తనిఖీలు

తిరుమల, (విశాఖ సమాచారమ్):- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు మార్చి 20, 21వ తేదీలలో తిరుమల పర్యటన నేపథ్యంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి బుధవారం తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీ విజిలెన్స్, ఇంజినీరింగ్, గార్డెన్, అన్న ప్రసాదం అధికారులతో ముఖ్యమంత్రి పర్యటనకు చేయాల్సిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. అనంతరం అన్న ప్రసాదం నాణ్యత, రుచిపై భక్తులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు అన్న ప్రసాదం చాలా రుచికరంగా ఉందని అదనపు ఈవో వద్ద సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో రాజేంద్ర, గార్డెన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, డిప్యూటీ ఈఈ వేణు గోపాల్, వీటీపోలు రామ్ కుమార్, సురేంద్ర, క్యాటరింగ్ ప్రత్యేక అధికారి శాస్త్రి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గిరిజన జీడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

రావికమతం, (విశాఖ సమాచారమ్):- ప్రజా చైతన్య యాత్రలో భాగంగా రావికమతం మండలం చిమలపాడు పంచాయతీ పరిధిలో 13 గ్రామాలు ఉన్నాయి. 1200 ఎకరాల్లో 600 కుటుంబాలు ఎస్టీ కొండ దొర,పి.వి.టి.జి కొండు,భగత,వాల్మీకి వంటి తెగలు అదివాసీ గిరిజనులు జీడి తోటలపై ఆధారపడి జీవిస్తున్నారు.వీరికి 2012-2022-23 సంవత్సరంలో 300 మందికి ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఉన్నాయి. మరో 400 మందికి ప్రభుత్వం డి పట్టాలు ఉన్నాయి,వీరికి జీడి తోటలే ప్రధాన ఆదాయం వనరులు. ఈ మధ్యకాలంలో కాడ తెగులు,అగ్గి తెగులు రావడంతో కాస్త జీడి తోట పువ్వులన్ని మాడిపోయాయి, 25% మాత్రమే ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్నాయి అని,75 శాతం పంట పూర్తి నష్టపోవడం జరిగింది అని, ఆర్ వై ఎఫ్ ఆర్ భూములకు బ్యాంకు రుణాలు ఇవ్వరు, ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల వద్ద నుండి నూటికి ఐదు రూపాయిలు చొప్పున వడ్డీకి అప్పు తీసుకురావడంతో పురుగుల మందులు,తోటలో గొప్పులు, తోవడానికి, తుప్పల నరకడానికి, పురుగుల మందులు పిచికారి చేయడానికి మొత్తం ఎకరాకి 20000 వరకు పెట్టుబడి కోసం అప్పు చేయవలసి వస్తుంది. అగ్గి తెగులు రావడంతో పూత టైం లోనే జీడిపిక్కలు మాడిపోయాయి. ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో ఉన్నాము అని, ఇప్పటికైనా ప్రభుత్వం ఆదుకొని పంట పోయిన వాడికి నష్టపరిహారం ఇవ్వాలని,కాస్త కోతకు వచ్చిన పిక్కలు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు,కొర్ర బాలరాజు, సిధరి భీమరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బోయ వాల్మీకిలను గూర్చి మాట్లాడే హక్కు మీకు లేదు

కొయ్యూరు, (విశాఖ సమాచారమ్):- అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో బోయ వాల్మీకి లు 50 లక్షల మంది ఉన్నారు వారిని ఎస్టీ జాబితాలో చేర్చాలి అని మాట్లాడదరం తెలంగాణ లో 5 లక్షల మంది బోయ వాల్మీకి లు ఉన్నారని దీకే అరుణ వారిని ఎస్టీ జాబితాలో చేర్చాలని మాట్లాడు తున్నారు. మీరు ఇద్దరు బోయ వాల్మీకిల తెగకు చెందిన వారా లేక పోతే వారి కుల ద్రువ పత్రాలు మీరు మీ కులద్భవ పత్రాలు వారికి మార్చుకోండి మాకు అభ్యంతరం లేదు, అంతేకాని మా రాష్ట్రంలో 50 లక్షల మంది ఉన్న బోయ వాల్మీకి లను ఎస్టీ జాబితాలో చేర్చాలని మాట్లాడుతున్నారు, స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా ఆదివాసి ప్రాంతం అభివృద్ధి ఎళ్లడ చేసిన గొంగళి అక్కడే 25 లక్షల మంది ఉన్న ఆదివాసీల పై 50 లక్షల మంది బోయ వాల్మీకి లు అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన వారిని ఎస్టీ జాబితాలో చేర్చాలి అని చూడదం, ఇప్పుడు ఉన్న ఆదివాసీలకు మింగడానికి మెతుకులేదు కానీ మా మెడకు ఒక డోలు అన్నట్లు మాట్లాడడం సరికాదు.మీకు చేతనైతే ఆదివాసి అభివృద్ధి కోసం మాట్లాడండి నిరుద్యోగం, విద్య ,వైద్య మంచి నీరు,రోడ్లు,పక్క గృహాలు కరెంటు ఇలా అనేక సమస్యలు ఉన్న మీకు కనిపించవు, మీకు కనిపించేది బోయ వాల్మీకి లను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఈ .విషయం పై ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎవ్వరూ మాట్లాడారు ఇలాంటి ఎమ్మెల్యే లే ఆదివాసి ప్రాంతానికి అభివృద్ధి చెందకుండా అడ్డు పడేది. ఒకరు గిరిజనేతరులకు పట్టాలు ఇవ్వాలి అంటారు,మరొకరు పక్క గృహాలు ప్రభుత్వం మంజూరు చేయాలని అంటారు. ఆదివాసి హక్కుల పై కనీస అవగాహన లేని ఇలాంటి పనికి మాలిన ఎమ్మెల్యే లను గెలిపించు కోవడం ఆదివాసీల దౌర్భాగ్యం అంటూ ఆదివాసి జే ఏ సి జిల్లా కమిటీ సభ్యులు ఎస్ అశోక్ లాల్ మండిపడ్డారు.

బాబోయ్ ట్రాఫిక్ .. ట్రాఫిక్

రహదారికి అడ్డంగా ఆటోలు,జీపులు,బైకులు, దుకాణాలు

జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):- మండల కేంద్రమైన జి మాడుగుల మూడు రోడ్ల జంక్షన్ లో ట్రాఫిక్ తో ఈ మార్గంలో పయనించే మార్గంలో పయనించే వాహన చోదకులకు ఇబ్బందులు తప్పడం లేదు. రహదారికి ఇరువైపులా ఆటోలు బైకులు ఇష్టం సారంగా నిలుపు వేయడంతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహన చో ధకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు రహదారి గతుకులమయం వాహనాలు నిలుపుదల దుకాణాలు ఇతర వ్యాపార సంస్థలు తమ ఇష్టానుసారంగా రహదారికి ఇరువైపులా నిలువ ఉండడంతో ఈ మార్గంలో పయనించే ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వ వాహనా లు చో ధకులు ఇబ్బందిపడడం తప్పడం లేదు. పోలీస్ శాఖ ప్రతిరోజు ఎన్ని చర్యలు చేపడుతున్న తరచూ హెచ్చరిస్తు వారుచెప్పి చెప్పివెళ్లిపోయాక వెంటనే వాహనాలను యధావిధిగా నిలిపివేస్తూ ప్రజలు ఇబ్బందులు పెడుతున్నారు . ఈ ఇబ్బందులు మండల కేంద్రం జి. మాడుగుల ప్రజలకు తప్పడం లేదు. ముఖ్యంగా రామాలయం వీధి ప్రజలు చెపుతున్న రు. ఆ మార్గంలో వెళ్ళాలి అంటే ఏ వాహనం తమను డీ కొడుతోందో అని భయపడుతున్నారు. ఇప్పటి కైనా అధికారులు స్పందించి ట్రాఫిక్ సమస్య పరిష్కారంచాలని కోరుతున్నారు. మరి మంగళవారం వచ్చే జీజీ మాడుగుల సంత బైలు మరి దారుణం సుమారు మూడు వర్గింగలు పయనించాలంటే పావుగంట నుంచి అరగంట పడుతుంది సంత రోజు రహదారి కి ఇరువైపుల దుకాణాల పాటు ఇష్టం సారంగా బైకులు ఆటోలు నిలిపి రహదారి గడ్డంగా ఉండడంతో మరింత ఇబ్బందికరంగా ఉంటుంది. ఈ మార్గంలో పయనించే జిల్లా స్థాయి అధికారుల నుంచి పాటు మండల స్థాయి అధికారులు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రతిరోజు జి మాడుగుల మూడు రోజుల జంక్షన్లో పాటు జి మాడుగుల వరవు సంతలో ఎటువంటి ట్రాఫిక్ సమస్య తల ఎత్తకుండా చూడాలని ఇతర ప్రాంతాల నుంచి వాహన చో ధకులతో పాటు మండలంలో ప్రజల కోరుతున్నారు.

దోపిడీ జరగకుండా పోలీసులు అడ్డుకట్ట

రెండు పిస్టళ్లు, 17 బుల్లెట్లు స్వాధీనం

కాకినాడ రూరల్, (విశాఖ సమాచారమ్):- ఒకేసారి జీవితంలో ఏదో ఒక దొంగతనం చేసి స్థిరపడిపోవాలనే దురాలోచనకు కాకినాడ పోలీసులు అడ్డుకట్ట వేశారు. బ్యాంక్ లేదా ఏటీఎంలను దోచేద్దాం అనుకున్న ఒక పాత నేరస్తుడిని కాకినాడ పోలీసులు దాడిచేశారు అడుపులోకి తీసుకున్నారు. దీనికి సంబంధించి విషయాలను బుధవారం కాకినాడ జిల్లా పోలీసు అధికారి జి బింద మాధవ్ సర్పవరం పోలీస్ స్టేషన్లో కేసుకు సంబంధించి విషయాలను విలేకరులకు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విశాఖపట్నంకు చెందిన చిలికెల నాగేశ్వరరావు గతంలో చైతన్య గోదావరి బ్యాంక్లో ఉద్యోగం చేసేవాడని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పనిచేసేట ప్పుడు ఆన్లైన్ బెట్టింగ్ ఇతర వ్యసనాలకు అలవాటుపడి సుమారు 900 గ్రాముల బంగారాన్ని వాడుకుని అధికార దుర్వినియోగం చేశాడని చెప్పారు. దాంతో అతని బ్యాంక్ అధికారులు సస్పెండ్ చేశారని చెప్పారు. ఈ క్రమంలో అతనికి ఉన్న చెడు వ్యసనాల కారణంగా అతను గతంలో పనిచేసిన ఏలేశ్వరంలోని చైతన్య గోదావరి బ్యాంక్ ఎటిఎం నుండి దొంగతనంగా పాస్ కోడ్ ఉపయోగించి రెండు లక్షల 30వేల రూపాయలు దొంగతనంతో పాటు ఒక సారి మెడలో గొలుసు దొంగలించడం, నాలుగు సార్లు రాత్రి నేరాలు చేయడం, ఒక మోటార్ సైకిల్ దొంగతనం చేసినట్లు ఎస్పీ చెప్పారు. చిలికెల నాగేశ్వరరావుపై ఐదు ప్రాంతాల పోలీస్ స్టేషన్లో కేసులు నమోదైనట్లు చెప్పారు. ఒకేసారి జీవితంలో స్థిర పడిపోదామనే ఉద్దేశంతో యూట్యూబ్ ద్వారా తెలుసుకొని బీహార్లోని ముంగర్ ఏరియాకి వెళ్లి రెండు పిస్టళ్ళు (తుపాకులు), 17 బుల్లెట్లను కొనుగోలు చేశారన్నారు. ఈ క్రమంలో దోపిడీ చేసేందుకు ప్రయత్నం చేస్తూ విశాఖపట్నం సీలీ, రూరల్ ప్రాంతాలతో పాటు నర్సీపట్నం, ఆంధ్ర- తమిళనాడు బోర్డర్ వద్ద రెక్కీలు నిర్వహించాడని చెప్పారు. ఈ క్రమంలో తమకు వచ్చిన సమాచారం మేరకు కాకినాడ జిల్లా గొల్లప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలో అతనిని అరెస్టు చేసి నేరస్తుడి నుండి బీహార్లో కొనుగోలు చేసిన రెండు పిస్టళ్ళను,17 బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో కాకినాడ ఎస్డిపిఓ మనీష్ దేవరాజ్ పాటిల్, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డివిస్ చైతన్యకృష్ణ, ఎస్సైలు మురళీమోహన్, రవీంద్రనాథ్ బాబు సిబ్బంది పాల్గొన్నారు.

చెరకు పంటకు నిప్పు ఘటనకు స్పందించిన జిల్లా కలెక్టర్

విచారణకు వెళ్లిన సబ్ కలెక్టర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):- దేవరాపల్లి మండలం కొత్తపెంట గ్రామానికి చెందిన రొంగల వెంకటరావుకు గల 80 సెంట్లతో చెరుకుతోట నిప్పుపెట్టుకున్న సంఘటనపై జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ వెంటనే స్పందించి విచారణకు ఆదేశించారు. జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవిని సంఘటన స్థలంనకు వెళ్లి విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని తెలిపారు.జాయింటు కలెక్టరు వెంటనే రెవిన్యూ, చక్కెర కర్మాగార అధికారులతో కలిసి సంఘటన జరిగిన ప్రదేశాన్ని సందర్శించి రైతుతో మాట్లాడారు. ఫ్యాక్టరీ చెరకు తోలుటకు కూలీలు ఎక్కువరేటు డిమాండు చేసారనే కోపం, నిప్పుహా లో పంటకు నిప్పుపెట్టినట్లు రైతు తెలియజేసారు.జాయింటు కలెక్టరు రైతుకు జరిగిన పంట నష్టంపై నివేదిక అందజేయాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు.పంటను వెంటనే ఫ్యాక్టరీకి తరలించుటకు చర్యలు తీసుకోవాలని గోవాట్ చక్కెర కర్మాగారం మేనేజింగ్ డైరెక్టరుకు ఆదేశించారు.ఈ సంఘటనపై జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఫ్యాక్టరీ పరిధిలో గల చెరకు మొత్తం తీసుకోవడం జరుగుతుందని, 2600 ఎకరాలలో గల చెరకు క్రషింగు సుమారు రెండు వారాలలో పూర్తిచేయదంతుందని తెలిపారు.చెరకు బకాయిలు చెల్లింపుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, చక్కెర నిల్వలు విక్రయించి బకాయిలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు.

సునీతా విలియమ్స్ కు ఎంపీ సీఎం రమేష్ అభినందనలు

- అంతరిక్ష రంగంలో సునీత ప్రదర్శించిన ధైర్య సాహసాలు ఆమె పరిశోధనలు ఈ ప్రపంచానికి ఎంతో ఆదర్శం
- ఇద్దరు వ్యోమగాములు భూమిని సురక్షితంగా చేరుకోవడం ఆనందాయకం
- రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- తొమ్మిది నెలల తర్వాత సుదీర్ఘ నిరీక్షణ తర్వాత అంతరిక్షం నుంచి భూమ్మీదకు చేరుకున్న భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ మరో వ్యోమగామి బుచ్ విల్మోర్ లకు రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ శుభాభినందనలు తెలియజేశారు.ఇద్దరు వ్యోమగాములు భూమిని చేరుకోవడం సురక్షితంగా చేరుకోవడం ఆనందాయకమని ముఖ్యంగా భారత్ మూలాలు ఉన్న సునీత విలియమ్స్ సాధించిన ఈ విజయం మన దేశానికి అంతటికి గర్వకారణం అని పేర్కొన్నారు.అంతరిక్ష రహస్యాల పరిశోధకులకు ఈ యాత్ర విజయం స్ఫూర్తినిస్తుంది అన్నారు.అంతరిక్ష రంగంలో సునీత ప్రదర్శించిన ధైర్య సాహసాలు ఆమె పరిశోధనలు ఈ ప్రపంచానికి ఎంతో ఆదర్శం అని మూడోసారి అంతరిక్ష యాత్రను విజయవంతంగా పూర్తి చేసిన స్త్రీ యొక్క సంకల్పశక్తి,అంకితభావాన్ని చూసి ప్రపంచమే గర్విస్తుంది అని కొనియాడారు.భవిష్యత్తులో మానవ సహిత అంతరిక్ష యానానికి ఈ యాత్ర విజయం ఎంతో దోహదపడుతుంది అని తెలిపారు.ఇద్దరు వ్యోమగాములు మరింత ఉన్నతమైన స్థాయి కు చేరుకోవాలి అని ఆకాంక్షించారు.

వారోత్సవాలు మాకొద్దు

భూదారాళ్ల సంతలో గిరిజనుల ర్యాలీ

కొయ్యూరు, (విశాఖ సమాచారమ్):- మాకొద్దు వారోత్సవాలంటూ గరిమండ సంతలో గిరిజనులు ర్యాలీ చేశారు.మంగళవారం గరిమండ సంతలో గిరిజనులు ఏకమై వారోత్సవాలు ఎవరికోసం అంటూ మావోయిస్టుల ను ఉద్దేశించి నినాదాలు చేశారు. ఎవరికోసం స్తూపాల కట్టాలని, అభివృద్ధికి ఆటంకం కల్పించొద్దని అన్నారు.

తీర ప్రాంతాలు పరిరక్షణ ధ్యేయంగా సిఐఎస్ఎఫ్ ర్యాలీ

వారికి ఘన స్వాగతం పలికిన ఉద్దండ పురం గ్రామస్తులు

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):- సురక్షిత తీరాలు సమృద్ధి భారతదేశం అనే అంశంతో భారత తీర ప్రాంతాన్ని కలుపుతూ 6500 కిలోమీటర్లు సైక్లింగ్ నిర్వహిస్తున్న బృందానికి ఆతిథ్యం కి ఉద్దండపురం గ్రామ ప్రజలు ఘనంగా వారికి స్వాగతం పలుకుతూ వారికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా నాలుగు గంటలకు సాయంత్రం జాతీయ రహదారి ఉన్న కాన్సూర్ హెరిటల్ వద్ద ఘన స్వాగతం వేదికను ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన కోలాటం గ్రూప్, తప్పెటగుళ్ళు కార్యక్రమాలతో ఘనంగా ఆహ్వానం పలికారు. ఈ చారిత్రాత్మక యాత్ర జాతీయ భద్రత తీర రక్షణ ఉగ్రవాదం మాదకద్రవ్యాలు స్మగ్లింగ్ వంటి అంశాలపై యువతలో అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం జరుగుతుందని సీఐ ఎఫ్ఎస్ అధికారులు అన్నారు. దీని ద్వారా సైక్లోథాన్ తీర ప్రాంత ప్రయాణాన్ని కొనసాగించిందని సి ఐ ఎస్ ఎఫ్ ర్యాలీకి మద్దతుగా గ్రామ ప్రజలు మహిళలు గ్రామ పెద్దలు పాల్గొని హారతులు ఇచ్చి భారత్ మాతాకీ జై అని జయకారాన్ని పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పొడగట్ల వెంకట్శ్వరరావు, గ్రామస్తులు పొడగట్ల పాపారావు, పేకేటి రాజారావు, అప్పారావు, మాస్టర్ తోపాటు పరిమళ, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

క్రీడా సమాచారమ్

ధోనీ బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పు

రూ. 10 కోట్ల ప్లేయర్‌కు నో ఛాన్స్ అంబటి రాయుడు

ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్ లో ఫ్యాన్ బేస్ పరంగా ముందుండే జట్టులో చెన్నై సూపర్ కింగ్స్ ఒకటి. దానికి కారణం ఎంఎస్ ధోనీ ఆ జట్టుతో పాటు ఉండటమే. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన సీఎస్కే గతేడాది గ్రూప్ స్టేజ్‌కే పరిమితమైంది. అంతకుముందు (2023 సీజన్) టైటిల్‌నను సొంతం చేసుకున్న సీఎస్కే ఆరోసారి విజేత అవ్వాలనే లక్ష్యంతో బరిలోకి దిగనుంది. ఈక్రమంలో తుది జట్టుపై భారత మాజీ క్రికెటర్ అంబటి రాయుడు అంచనా వేశాడు. రుతురాజ్ నాయకత్వంలోని చెన్నై టీమ్ ఇప్పుడు ఇంకాస్త కొత్తగా తయారైంది. అయితే, రూ. 10 కోట్లు వెచ్చించి మరీ తీసుకున్న అఫ్గాన్ బౌలర్ నూర్‌అహ్మద్‌కు చోటు ఇవ్వకపోవడం గమనార్హం. అలాగే ధోనీ బ్యాటింగ్ ఆర్డర్‌లోనూ రాయుడు మార్పులు చేశాడు.

"రుతురాజ్ గైక్వాడ్ టాప్ ఆర్డర్‌లోనే ఆడాలి. అతడితోపాటు దేవన్ కాన్వే ఓపెనింగ్ చేస్తాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక పరుగులు చేసిన రచిన్ రవీంద్ర మూడో స్థానంలో ఆడాలి. నాలుగో ప్లేస్‌లో కాస్త డైలమాలో ఉన్నా. రాహుల్ త్రిపాఠి, దీపక్ హుడా, విజయ్ శంకర్ ఈ రేసులో ఉంటారు. ఓవర్సీస్ నుంచి మూడో ప్లేయరుగా సామ్ కరన్‌కు అవకాశం ఇస్తా. అయితే, అతడు 8వ స్థానంలో బ్యాటింగ్‌కు రావాలి. శివమ్ దూబె, రవీంద్ర జడేజా, ఎంఎస్ ధోనీ వరుసగా 5, 6, 7 స్థానాల్లో బ్యాటింగ్ చేస్తే బాగుంటుంది. గత సీజన్‌లో ధోనీ 8వ ప్లేస్‌లో వచ్చి దూకుడుగా ఆడాడు. ఈసారి మాత్రం ముందుకువస్తే మరిన్ని సిక్సర్లను చూసే అవకాశం ఉంటుంది. ఇక రెండో స్పిన్నర్‌గా నూర్ మహ్మద్ కంటే రవిచంద్రన్ అశ్విన్‌ను తీసుకుంటా. అతడూ బ్యాటింగ్ కూడా చేయగల సమర్థుడు. పేస్ విభాగంలో మతీశ్ పతిరన ఫిక్స్ అయినట్టే. ఇక రెండో పేసర్‌గా ఖలీల్ అహ్మద్ కంటే రంజీల్లో అదరగొట్టిన అన్షుల్ కంబోజ్ వైపు మొగ్గు చూపిస్తా" అని రాయుడు వెల్లడించాడు.

సీఎస్కే: రుతురాజ్ గైక్వాడ్, దేవన్ కాన్వే, రచిన్ రవీంద్ర, రాహుల్ త్రిపాఠి/దీపక్ హుడా/విజయ్ శంకర్, శివమ్ దూబె, రవీంద్ర జడేజా, ఎంఎస్ ధోనీ, సామ్ కరన్, రవిచంద్రన్ అశ్విన్, అన్షుల్ కంబోజ్, మతీశ్ పతిరన ఉన్నారు.

ఐపీఎల్ మ్యాచ్‌ను రీషెడ్యూల్ చేస్తారా?

ఇంటర్నెట్ డెస్క్: మార్చి 22 నుంచి ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ ప్రారంభం కానుంది. ఇప్పటికే నిర్వాహకులు షెడ్యూల్‌ను ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్‌రైడర్స్ - లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ మధ్య ఏప్రిల్ 6న మ్యాచ్ జరగనుంది. అయితే, ఈ మ్యాచ్ నిర్వహణపై సందిగ్ధం నెలకొంది. అదేరోజు శ్రీరామ నవమి ఉంది. భద్రతా కారణాల రీత్యా మ్యాచను రీషెడ్యూల్ చేసే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా పెద్దసంఖ్యలో ఊరేగింపులు జరిగే అవకాశం ఉందని భాజపా నేత సువేందు అధికారి ఇప్పటికే వెల్లడించారు. ఈక్రమంలో అటు ఊరేగింపులకు, ఇటు మ్యాచ్‌కు భద్రత కల్పించడం పోలీసులకు సవాలేతో కూడుకున్నదే. సిటీ పోలీస్‌కో క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్ అధ్యక్షుడు స్నేహాశీశ్ గంగూలీ ఈ అంశంపై రెండుసార్లు చర్చించారు. అయితే, పోలీసుల నుంచి స్పష్టమైన హామీ రాలేదని తెలుస్తోంది.

"విభాగాల వారీగా వారికి ప్రాధాన్యత అంతాలు ఉన్నాయి. అందుకే పూర్తిస్థాయి భద్రతను కేటాయించలేమని చెబుతున్నారు. ఒకవేళ పోలీసుల సెక్యూరిటీ లేకపోతే ఏప్రిల్ 6న మ్యాచ్ కోసం వచ్చే 65 వేల మందికి పైగా వచ్చే ప్రేక్షకులను కంట్రోల్ చేయడం చాలా కష్టమవుతుంది. మార్చి 22న ఓపెనింగ్ సెర్మనీని గ్రాండ్‌గా నిర్వహించేందుకు సిద్ధమయ్యాం. దాదాపు 35 నిమిషాల పాటు కార్యక్రమాలు జరుగుతాయి. చాన్నాళ్ల తర్వాత ఈడెన్ గార్డెన్స్ వేదికగా ప్రారంభోత్సవం జరుగుతోంది. ఇప్పటికే తొలి పోరును వీక్షించేందుకు ఫ్యాన్స్ ఆసక్తి చూపించారు. టికెట్లకు బాగా డిమాండ్ వచ్చింది" అని స్నేహాశీశ్ వెల్లడించారు. తొలి మ్యాచ్ డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా, బెంగళూరు జట్ల మధ్య జరగనుంది.

బీసీసీఐ దృష్టికి తీసుకెళ్లాం: లఖ్‌నవూ ఓనర్

"భద్రతకు సంబంధించి ఏప్రిల్ 6న మ్యాచ్ నిర్వహణ విషయంలో బీసీసీఐదే తుది నిర్ణయం. ఇప్పటికే ఈ అంశాన్ని బోర్డు దృష్టికి తీసుకెళ్లాం. గతేడాది కూడా ఓ మ్యాచ్ విషయంలో ఇలాంటి పరిస్థితే ఎదురైంది. దానిని రీషెడ్యూల్ చేయడం జరిగింది" అని లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ యజమాని సంజీవ్ గోయెంకా తెలిపారు. తన బిసీఎల్ సీజన్‌లో కేకేఆర్ - రాజస్థాన్ జట్ల మధ్య మ్యాచ్‌కూ ఇదే పరిస్థితి. అప్పుడు కూడా శ్రీరామనవమి రావడంతో ఆ మ్యాచ్‌ను బిసీఎల్ కమిటీ రీషెడ్యూల్ చేసింది.

ఐపీఎల్‌లో ఆసక్తికరం ఆ రేసు

ప్లేఆఫ్స్‌కా బాప్ ఎవరు..?

ఇంటర్నెట్ డెస్క్: క్రికెట్ అభిమానులకు అసలైన మజా అందించేది ఐపీఎల్ సమరమే. పది జట్లు హెరాహెరీగా తలపడే ఈ మెగా టోర్నీలో ప్లేఆఫ్స్ రేసు ఎప్పుడూ ఆసక్తికరమే. ప్రతి మ్యాచ్ ఫలితం.. నెట్ రన్‌రేట్ కీలకంగా నిలిచే ఈ టాప్ 4 రేసులోకి రావడం ఒకెత్తయితే.. ఆ తర్వాత ముందుకుసాగి టైటిల్ గెలవడం మరో ఎత్తు. మరి ఇప్పటి వరకూ ఐపీఎల్ చరిత్రలో ఈ ఆసక్తికర రేసులోకి ఎక్కువసార్లు వచ్చిన జట్లేంటి.. అవి ఎలాంటి ఫలితాలు సాధించాయి..?

ప్లేఆఫ్స్ ఛాంపియన్ చెన్నై..

ఐపీఎల్ చరిత్రలో ఎక్కువసార్లు ప్లేఆఫ్స్ ఆడింది చెన్నై . అద్భుత ప్రదర్శనతో 12 సార్లు ఈ రేసులోకి వచ్చింది. ఇందులో 5 సార్లు టైటిల్ గెలిచి.. ఎక్కువసార్లు ట్రోఫీ గెలిచిన ముంబయితో సమానంగా నిలిచింది. నాలుగుసార్లు రన్నరప్‌గా నిలిచి సత్తా చాటింది. గతంలో ధోనీ సారథ్యంలో.. ఇప్పుడు రుతురాజ్ నాయకత్వంలో ఆ జట్టు ప్రత్యర్థులకు గట్టి సవాలే విసురుతుందన డంలో ఎలాంటి సందేహం లేదు.

ముంబయిఏటాప్ 4

టాప్ 4 రేసులోకి ముంబయి ఇప్పటివరకూ పది సార్లు వచ్చింది. అందులో 5 సార్లు విజేతగా నిలిచింది. అయితే.. గత కొన్ని సీజన్లుగా ఆ జట్టు పేలవ ప్రదర్శనతో అభిమానులను నిరాశపరుస్తోంది. గత సీజన్లో రోహిత్ శర్మను కాదని హార్దిక్ పాండ్యకు జట్టు పగ్గాలు అప్పగించడం.. ఆటగాళ్ల మధ్య సఖ్యత లోపించడం లాంటి సమస్యలను ఎదుర్కొంది. ఈసారి ఎలా రాణిస్తుందో చూడాలి. 2020లో చివరిసారిగా టైటిల్ గెలిచిన ఆ జట్టు.. ఆ తర్వాత 2023లో మాత్రమే ప్లేఆఫ్స్ వరకూ రాగలిగింది.

ఇంకా టైటిల్ వేటలోనే.. ఆర్సీబీ

ప్లేఆఫ్స్ రేసులోకి అత్యధికసార్లు వచ్చిన మూడో జట్టు ఆర్సీబీ . 9 సార్లు టాప్4లోకి వచ్చినప్పటికీ.. ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేకపోయింది. జట్టు నిండా స్టార్ ఆటగాళ్లు ఉన్నప్పటికీ.. కీలకమైన ప్లేఆఫ్స్‌లో ఆ జట్టు చేతులెత్తేస్తోంది. ఇప్పటివరకూ మూడుసార్లు ఫైనల్ వరకూ వచ్చినా.. ఒక్కసారి కూడా కప్ ముద్దాడలేకపోయింది. మరి ఈసారి యువ ఆటగాడు రజత్ పటీదార్ నేతృత్వంలో అయినా ఆ జట్టు తన కలను నెరవేర్చుకుంటుందో, లేదో చూడాలి.

ప్లేఆఫ్స్ రైజింగ్ జట్టు..

2016-2020 మధ్యలో వరుసగా ఐదు సార్లు ప్లేఆఫ్స్ రేసులోకి వచ్చి అందరినీ ఆశ్చర్యపరిచిన సన్‌రైజర్స్ 2016లో టైటిల్ నెగ్గింది. ఆ తర్వాత పేలవ ప్రదర్శనతో నిరాశపరిచింది. అయితే.. జట్టు రూపురేఖలను మార్చుకొని పాట్ కమిన్స్ సారథ్యంలో నూతన ఉత్సాహంతో బరిలోకి దిగిన సన్ రైజర్స్ గత సీజన్‌లో అదిరే ప్రదర్శన చేసింది. చివరి మెట్టపై బోల్తా పడినప్పటికీ.. ట్రావిస్ హెడ్, క్లాసెన్ లాంటి భారీ హిట్టర్లతో ఉన్న ఆ జట్టు ప్రత్యర్థులకు ఎంతో ప్రమాదకరం. ఇప్పటివరకూ రెండుసార్లు టైటిల్ నెగ్గిన ఈ జట్టు 9 సార్లు ప్లేఆఫ్స్ రేసులోకి వచ్చింది. గత సీజన్‌లో మిస్ అయిన టైటిల్‌ను ఈసారి కమిన్స్ అందిస్తాడా చూడాలి.

కోల్‌కతా అనూహ్యం..

గత సీజన్‌లో అనూహ్యంగా పుంజుకొని టైటిల్ సాధించిన కోల్‌కతా ఇప్పటివరకూ 8 సార్లు ప్లేఆఫ్స్ మ్యాచ్‌ల్లో ఆడింది. మూడుసార్లు టైటిల్ నెగ్గి.. ముంబయి, చెన్నై తర్వాత ఎక్కువసార్లు ట్రోఫీ నెగ్గిన జట్టుగా నిలిచింది. మరి ఈసారి సీనియర్ ఆటగాడు రహానెను కెప్టెన్‌గా ఎంచుకున్న ఆ జట్టు ఎలాంటి ప్రదర్శన చేస్తుందో చూడాలి.

దిల్లీ.. ఆరుసార్లు

ఒక్కసారి కూడా టైటిల్ గెలవని జట్లలో ఒకటి దిల్లీ . ఇప్పటివరకూ 6 సార్లు టాప్ 4లోకి వచ్చింది. ఒక్కసారి మాత్రమే అత్యుత్తమ ప్రదర్శనతో ఫైనల్ వరకూ చేరుకొని రన్నరప్‌గా నిలిచింది. 2020లో ముంబయిపై ఓడి టైటిల్‌ను చేజార్చుకుంది. మరి అక్షర్‌పటేల్ నేతృత్వంలో ఈసారైనా ప్లేఆఫ్స్‌కు చేరి టైటిల్ గెలవాలని ఆ జట్టు అభిమానులు కోరుకుంటున్నారు.

తొలి టైటిల్ గెలిచినా..

ఐపీఎల్ తొలి టైటిల్ గెలిచిన జట్టుగా చరిత్రలో నిలిచిన రాజస్థాన్ రాయల్స్ ఆ తర్వాత ఒక్కసారి కూడా కప్‌ను ముద్దాడలేకపోయింది. ఇప్పటివరకూ ఐదుసార్లు ప్లేఆఫ్స్ రేసులోకి వచ్చింది. గత సీజన్‌లో టాప్ 4 వరకూ చేరినా నిరాశపరిచింది.

అడిన తొలి సీజన్‌లోనే..

ఇక గుజరాత్ టైటాన్స్ ఆడిన తొలి సీజన్ (2022) లోనే టైటిల్ నెగ్గి చరిత్ర సృష్టించింది. ఆతర్వాత సీజన్‌లో ఫైనల్ వరకూ వచ్చినా.. చెన్నై చేతిలో ఓటమి పాలైంది.

ఇక లఖ్‌నవూ, పంజాబ్ రెండుసార్లు ప్లేఆఫ్స్ వరకూ చేరినా.. కప్ సాధించలేకపోయాయి. మరి ఈసారి ఏయే జట్లు ప్లేఆఫ్స్ వరకూ వస్తాయో.. ఈ రేసులో తుదివరకూ నిలిచి ఏ జట్టు టైటిల్ నెగ్గుతుందో చూడాలి.

ప్రస్తుత రాష్ట్ర పరిస్థితుల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం అదృష్టం

అసెంబ్లీలో ఎమ్మెల్యే కొణతాల ప్రసంగం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- కఠిన తరమైన పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం రావటం ఆర్థిక ఇబ్బందుల్లో రాష్ట్రం అప్పుల పాలై బహుశా దేశంలోనే అధిక వడ్డీకు చెల్లిస్తున్నటువంటి రాష్ట్రం మన రాష్ట్రమే జీఎస్‌డీపీ లో 65% అప్పులు వడ్డీకు వెళ్లే పరిస్థితిలో ఉంది అప్పులు తీరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో తీసు కోవడం అనేది చాలా సాహసాపేక్షమైన చర్య ఈ కష్టకాలంలో విజనరీ ముఖ్యమంత్రి అయినటువంటి చంద్రబాబు నాయుడు రావటం మన అదృష్టం అని తెలియజేశారు. పర్యటనల కేకేవ్ సంపూర్ణ అవగాహన మంచి బడ్జెట్ ప్రవేశ పెట్టడమే కాకుండా సంపదలు పెరిగే భాగంగా ఈ బడ్జెట్ ను నిరూపించడం మరియు తీసుకురావటం గతంలో కంటే క్యాపిటల్ ఇన్వెస్ట్ ఎక్కువగా పెట్టడం జరిగింది.ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలల్లోనే జిఎస్ డిపి 16 లక్షల కోట్లకు పెరిగింది గతంలో కంటే నాలుగు శాతం పెరిగింది తెలియజేశారు తక్కువ కాలంలోనే ఇంత గ్రోత్ రావటం ఎప్పుడు జరగలేదని తెలియజేశారు. పర్యాటక ఇన్వెస్ట్ 2017 - 18 సంవత్సరం చంద్రబాబు నాయుడు హయాంలో 14.6% గత ప్రభుత్వ హయాంలో 8.6% దిగజారి పోయింది ఇప్పుడు మళ్లీ 12.8 కి పెరిగిం దని తెలియజేశారు.అదేవిధంగా వ్యవసాయ రంగం చూస్తే 2017 - 18 సంవత్సరంలో చంద్రబాబు నాయుడు హయాంలో 18.2% అభివృద్ధి ఉంటే గత ప్రభుత్వం హయాంలో -1.58% దిగజారిపోయిందని గత ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యాన్ని తెలియజేశారు. ఇటువంటి పరిస్థితుల్లో ఈ బడ్జెట్ ని రూపొందించి ముందుకు తీసుకురావటం అనేది చాలా గొప్ప విషయం తెలియజేశారు అలాగే రెవెన్యూ డెఫెసిట్ చూస్తుంటే గత ప్రభుత్వం హయాంలో 2.7% నుంచి 2.4% తగ్గించే ప్రయత్నాలు గానీ ఆహ్వా నించవలసినటువంటి ప్రయత్నాలు. గత ప్రభుత్వంలో బడ్జెట్ కేటాయింపులు పూర్తిగా ఉన్నాయి కానీ ఏ శాఖకు ఖర్చుపెట్టి నటువంటి దోహద లేదు అని తెలిపారు. మన ప్రస్తుత బడ్జెట్ చూసుకుంటున్నటు వంటిది అయితే కేవలం జీతాలకు 92 వేల కోట్ల రూపాయలు వెళ్ళిపోతుంది. డెడ్ సర్వీసింగ్ సుమారు 60 వేల కోట్లు మన బడ్జెట్లో లక్ష అరవై వేల కోట్ల రూపాయలు వీటికి వెళ్ళిపోతుంది ఇంకా మిగిలేది చాలా తక్కువ అయినటువంటి చాలా కష్టతర మైన పద్ధతి అయినా సరే సమర్థవంతంగా పరిక్రమలలో రెవెన్యూ జనరేట్ చేసి ఈ లోటును భర్తీ చేసుకోవడం అనేటువంటి కార్యక్రమం చాలా గొప్పదని అభినందిం చారు. మైనింగ్ గతం లో 38% గ్రోత్ ఉండేది గత ప్రభుత్వ హయాంలో 12 శాతానికి పడిపోయింది . రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన సంపాదనను ప్రైవేట్ వ్యక్తులు కొల్లగొట్టి ఈ రాష్ట్రానికి సంపద రాకుండా చేసినటువంటి ఆ వ్యక్తుల మీద చర్యలు తీసుకోవడమే కాకుండా ఆ సంపదను మళ్లీ రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే విధంగా చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరి శ్రమ విభాగానికి వస్తే 16% ఉన్నటువంటి గ్రోత్ 8.4% పడిపోయిందని తెలియజేశారు అలాగే అన్ని రంగాల్లో వాణిజ్య రంగం 36% గ్రోత్ నుండి 9% పడిపోయింది. రవాణా శాఖ 14 నుంచి 10 శాతం ఇంచు మించు అన్ని శాఖల్లోనూ తగ్గిపోయినటు వంటి పరిస్థితులన్నింటినీ చొక్కా పెట్టు కోవాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని తెలియపరిచారు. గతంలో సుస్థిర అభివృద్ధిలో దేశంలోనే మూడో స్థానంలో ఉండేది ఇప్పుడు ఉందొస్తానానికి పడి పోయింది ఆరోగ్య విషయంలో ఏడో స్థానంలో ఉండేది ఇప్పుడు 13వ స్థానానికి అలాగే రక్షిత మంచినీరు కల్పించడంలో నాలుగో స్థానంలో ఉన్నది 11 స్థానంలోకి దిగజారిపోయింది అని తెలియజేశారు.

నీ పరిస్థితులను చక్కదిద్దుకుంటూ ము ఖ్యంగా ఈ ప్రభుత్వం ఆర్థిక శాఖ రెవెన్యూ యంత్రాంగాన్ని ప్రతిష్ఠపరిచే కార్యక్రమాలు వైద్య ఆరోగ్యశాఖ విద్యా శాఖలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉంది అని తెలియజేశారు.యువ నాయకులు నారా లోకేష్ ఉపాధ్యాయ శాఖలో 16 వేల ఉద్యోగాలు వేసే ప్రక్రియను మొదలు పెట్టారు అని అభినందించారు. యూనివర్సి టీలో పోస్టులు ఖాళీ ఉన్నాయి 4,200 అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఉన్నటువంటి పోస్టులు ఉంటే 3000 మాత్రమే ఖాళీ ఉన్నాయి 1200 మంది మాత్రమే పని చేస్తున్నారు పూర్తిస్థాయిలో ప్రతిష్ఠ పరచ డమే కాకుండా. రెవిన్యూ శాఖలో 660 మం దలాలు ఉంటే కేవలం 350 మండలాలకు మాత్రమే ఉన్నారు. బిట్రోర్సింగ్ ఉద్యో గాలను తగ్గించాలని తెలిపారు.హెల్త్ డిపా ర్టెంట్లో అదర్శేషన కి సంబంధించినటు వంటి అధికారులు ఎవరూ లేరు ప్రత్యేక మైనటువంటి నిధులు కేటాయించి ఒక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని తెలి పారు. ఒక మంచి ప్రతిపాదన తీసుకొచ్చి అభివృద్ధి బాట వైపు సంపద సృష్టి వైపు తీసుకువెళ్లే మంచి మార్గం అప్రువేషన్ బిల్ దీనికి సం పూర్ణంగా మా జనసేన పార్టీ నుంచి నా పూర్తి మద్దతు తెలియజేస్తూ అసెంబ్లీలో ఆయన ప్రసంగించారు సెలవు తీసుకుంటున్నాను.

క్యాపిటల్ విలువపై లెక్కించే ఆస్తి పన్ను రద్దు చేయాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- క్యాపిటల్ విలువపై లెక్కించే ఆస్తిపన్ను రద్దుచేసి, ఇంటి పన్ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద వార్డా, నివాస్ సంస్థల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డ్ ప్రధాన కార్యదర్శి బి.బి గణేష్, నివాస్ ప్రధాన కార్యదర్శి పిట్టా నారాయణమూర్తి మాట్లాడుతూ, విద్యుత్తు సర్చుబాటు చార్జీలను రద్దు చేయాలన్నారు. స్మార్ట్ మీటర్లు పెట్టవద్దు అన్నారు.

శ్రీ దత్తాత్రేయస్వామి మందిరము

మొగిలిచెర్ల - నెల్లూరు జిల్లా -523114



దత్తదీక్ష మాలాధారణ (మండలదీక్ష)

మార్చినెల 21 ,22 & 23 వతేదీలలో

శ్రీదత్తాత్రేయస్వామి మందిరము వద్ద ఇవ్వబడును .

అర్ధమండల దీక్ష ఏప్రిల్‌నెల 11 ,12 & 13 వతేదీలో ఇవ్వబడును .

శ్రీదత్తాత్రేయస్వామి వారి ఆరాధన మహోత్సవం / దీక్షావిరమణ

మేనెల 04 వతేది ఆదివారం నిర్వహింపబడును .

గమనిక : - దత్తదీక్షాకాలం మొత్తం (41 రోజులు పాటు) దత్త దీక్షాధారులకు మందిరము వద్ద మధ్యాహ్నం మరియు రాత్రికి ఉచిత భిక్ష ఏర్పాటు కలదు .

దీక్ష స్వీకరణ మాలలు శ్రీస్వామి వారి మందిరమువద్ద కూడా లభించును .

పూర్తివివరములకు : 99089 73699 - 91828 82632

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, For advertisements (Raghunath) : 7013785256, Arilova (D.Venkatesh) : 94937 77390.
Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Anakapalli (M.Krishna Rao) : 63023 75539, Chintapalli (Srinivas) : 94923 40861.
Bheemunipatnam (B.Appalareddy) : 98662 78981, Srikakulam (Ramarao) : 70321 98574, Pithaapuram (staalin) : 94912 23264,

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.